

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 2 | జూన్ | 2025 | పేజీలు : 17





# కంపు కొడుతున్న కమలాపూర్ రాజకీయాలు




పార్టీల రాజకీయాల మధ్య నలిగిపోతున్న ప్రజలు

విలువలతో కూడిన రాజకీయాలను పాతరేసిన నేతలు

మండలానికి రావాలంటే బెంబెలెత్తిపోతున్న అధికారులు

8 లో

# జయ హో తెలంగాణ

పథకాల పండుగ

నేడు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

ఉత్సవాలకు ముస్తాబైన ఉమ్మడి జిల్లా

విద్యుద్దీపాల వెలుగుల్లో ఉమ్మడి వరంగల్






సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూన్ 01, మేజర్ న్యూస్, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఉమ్మడి జిల్లా ముస్తాబైంది. తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో త్యాగాలు, ఎన్నో పోరాటాలు జరిగాయి. దశాబ్దాల కల అయిన తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై అప్పుడే పదకొండు సంవత్సరాలు అవుతుంది. 2014 జూన్ 2 న తెలంగాణ రాష్ట్రం ఉనికిలోకి వచ్చింది మిగతా 2లో..

# మానుకోట పుర భాదల పై పట్టింపు లేదా

మున్సిపల్ కమిషనర్ లేక ప్రజల ఇక్కట్లు

చుట్టపు చూపుగా నూతన కమిషనర్

నిలిచిన పౌర సేవలు, ఆగిన అభివృద్ధి

లోపించిన పారిశుధ్యం...ప్రజల ఇబ్బందులు

అధికారిక వొత్తిడి, అధికారుల నిర్లక్ష్యం

ప్రజల సమస్యలను వినేవారేరీ.?

2 లో












## కాల్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, జూన్ 01 మేజర్ న్యూస్ సూర్య: జిల్లాలో ధాన్యం కోనుగొలులో ఉత్పన్నమయ్యే సమస్యల సత్వర పరిష్కారానికి ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.ఆదివారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహిస్తున్న కాల్ సెంటర్ ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి టోల్ ఫ్రీ నెంబర్ కు రైతుల నుండి వచ్చిన ఫిర్యాదుల నమోదు రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏ ఏ సమస్యలపై రైతులు ఫిర్యాదులు చేశారు, పరిష్కార వివరాలను సిబ్బందిని ఆడిగి తెలుసు కున్నారు. రైతులు ధాన్యానికి కొనుగోలుకు సంబంధించి కాల్ సెంటర్ కు మే 21వ తేదీ నుండి నేటి వరకు మొత్తం 20 ఫిర్యాదులు రాగా పరిష్కార నిమిత్తం సంబంధిత అధికారులకు పంపించడం జరిగిందని సిబ్బంది కలెక్టర్ కు తెలిపారు.ఈ సందర్భంగా కాల్ సెంటర్ ఫిర్యాదు రిజిస్టర్ లో నమోదై ఉన్న చెన్నారావుపేట మండలం సూరిపల్లి రైతు చంద్రశేఖర్ తో, పర్వతగిరి మండల రైతు మధు తో కలెక్టర్ నేరుగా ఫోన్ లో సంభాషించి సమస్య పరిష్కారం కావడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సౌకర్యం కోసం ఏర్పాటుచేసిన కాల్ సెంటర్ టోల్ ఫ్రీ నెంబర్ 18004253424 ను సద్వినియోగం చేసుకోని ధాన్యం కొనుగొలు ప్రక్రియ, ధాన్యం సేకరణ, రవాణా, మద్దతు ధర,తదితర సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ కోరారు.

## మానుకోట పుర భాదల పై పట్టింపు లేదా

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మే 31,మేజర్ న్యూస్ (సూర్య): మానుకోట పురపాలక సంఘం ను పట్టించుకునే నాథుడే కరువయ్యాడని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో ఏప్రిల్ 30న మానుకోట పురపాలక కమీషనర్ ఉద్యోగ విరమణ పొందారు.నూతన కమీషనర్ గా వరంగల్ గ్రేటర్ కార్పొరేషన్ లో డిప్యూటీ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న రాజేశ్వరరావు ను మహబూబాబాద్ కమిషనర్ గా పూర్తి స్థాయి బాధ్యతలు అప్పగించారు. రాజేశ్వరరావు జాయిన్ అయినా నాటి నుండి రెండు నెలలో రెండు రోజులు మాత్రమే వచ్చారు. కమిషనర్ చుట్టపు చూపుగా వచ్చిపోతుండడం తో మున్సిపాలిటీ లో పౌర సేవలు జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఇంటి నిర్మాణ అనుమతులు వంటి సేవలు నిలిచిపోయాయి. పారిశుధ్యం, అభివృద్ధి పనులను పర్యవేక్షించి, ప్రజలకు కనీస సౌకర్యాలను అందించే వారులేక పాలన పడకేసినట్లుయ్యింది. పారిశుధ్యం సరిగా లేకపోవడం తో చెత్త సేకరణ, నిలిచి పోయి పట్టణంలో అపరిశుద్ధత పెరిగి పోయింది. రోడ్లు, ఇతర అభివృద్ధి పనులు స్తంభించి పోయాయి.ప్రజల సమస్యలను వినడానికి, పరిష్కరించడానికి అధికారులు ప్రత్యేకంగా కృషి చేయాలి. తప్పనిసరి పరిస్థితుల్లో కమీషనర్ గైర్హాజరు అయితే విశ్రాంతి లో ఉంటే ఇతర అధికారులకు భాద్యత అప్పగించాలి. ప్రజా ప్రతినిధుల అండదండలతో మున్సిపల్ సిబ్బంది, ఇతర అధికారులు తమ పనిని సరిగా చేయలేక ప్రజల ఇబ్బందులు అధికారిక నిర్లక్ష్యం తో పట్టింపులేక పోయిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ లేకపోతే, అధికారులు ప్రజల సమస్యలను పట్టించుకునే నాథుడే లేక పేరుకుపోయిన పైళ్ళు కుప్పలు తెప్పలుగా పడివున్నాయి.కలెక్టర్ స్పందించి పూర్తి స్థాయి లో విధులు నిర్వహించే కమిషనర్ ను నియమించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# జయ హో తెలంగాణ



మొదటి పేజీ తరువాయి..

వచ్చింది. నేడు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జరుపుకునేందుకు యావత్ ఉమ్మడి జిల్లా ప్రజలు సన్నద్ధమయ్యారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదకొండు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పండుగలా నిర్వహించేందుకు సోమవారం (నేడు) ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు పూర్తయ్యాయి. 2014 జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు పరిశీలిస్తే ఉమ్మడి జిల్లా అభివృద్ధి పథంలో వడివడిగా అడుగులు ముందుకేసింది. విద్య, వైద్య, సాగు నీటి తదితర రంగాలలో ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల వంటి అంశాల్లో ప్రగతి నమోదైంది. సోమ





వారం ఉమ్మ డి జిల్లా వ్యాప్తంగాజరగనున్న వేడుకల కోసం జిల్లా కలెక్టర్ కార్యాల యాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన కూడళ్ల ను రంగు రంగుల విద్యుద్దీ పాలతో అలంకరించారు.

### వేడులకు ముస్తాబైన ఉమ్మ డి జిల్లా...

వేడుకలకు ఉమ్మడి జిల్లా ముస్తాబైంది. వేడుకలను పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరణలో భాగంగా జెండా గద్దెలకు రంగులు వేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పాటు ప్రభుత్వ విద్యా సంస్థల్లో జెండా ఆవిష్కరణకార్యక్రమం నిర్వహించనున్నారు. అందుకు అధికారులు జెండా గద్దెలతో పాటు జెండాలు ఇతర అన్ని ఏర్పాట్లు చేశారు.



## ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, జూన్ 01, మేజర్ న్యూస్ సూర్య: జిల్లా కలెక్టరేట్ లో సోమవారం(నేడు): నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నేపథ్యంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. వచ్చే సోమవారం యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 01, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సోమవారం (నేడు)నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నేపథ్యంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. వచ్చే సోమవారం యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

తాడ్వాయి జూన్ 01మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలో 1988 ,1989 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం తాడ్వాయి ఆశ్రమ హైస్కూల్లో ఆదివారం ఘనంగా జరిగింది.ఈ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న అనుభవాలను నెమరుసుకున్నారు.వారి కష్ట సుఖాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.తాము చదువుకున్న పాఠశాల ను గాదులను ప్రాంతాలను పరిశీలించి సంతోషంతో గడిపారు.ఈ సమావే శంలో తల్లడి లక్ష్మయ్య, కోగిల సారయ్య, కొమురం రామారావు, సరోజన,లక్ష్మణరావు, పమిడియ్య ,ముత్తయ్య, నరేంద్ర కుమార్, మీనా కుమారి, కృష్ణారెడ్డి, రమేష్, బుర్ర రవి, స్వామి, వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ ,ప్రేమకళ, స్వరూప, చంద్రకళ తో పాటు 30 మంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ సైకిల్ దినోత్సవ ర్యాలీ




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్1,మేజర్ న్యూస్ (సూర్య): ఫిట్ ఇండియా లో భాగంగా జూన్ 2 అంతర్జాతీయ సైకిల్ దినోత్సవం 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో ఆదివారం మహబూబాబాద్ జిల్లాలో ఘనంగా సైకిల్ ర్యాలీనీ జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల నుండి ఎన్టీఆర్ స్టేడియం వరకు జరిగిన ఈ ర్యాలీలో అధిక సంఖ్యలో క్రీడాకారులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని సైక్లింగ్ వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ఓ. జ్యోతి మాట్లాడుతూ సైక్లింగ్ వలన శరీరానికి అందం, ఆరోగ్య పటుత్వం లబిస్తుందని, సైకిల్ తొక్కడం వలన స్ట్రెస్ నుంచి విడుదల పొందుతారని, కాలుష్య రాహిత సమాజాన్ని ఏర్పాటు చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో బాస్కెట్బాల్ కోచ్ కుమార్ స్వామి తైక్వాండో కోచ్ రాంబాబు, క్రీడాకారులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకారుల సంఘం మండల అధ్యక్షుడిగా ముప్పిడోజు బ్రహ్మ చారి



గణపురం రూరల్ జూన్ 01 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండలం స్వర్ణకారుల సంఘం మండల అధ్యక్షుడిగా ముప్పిడోజు బ్రహ్మాచారిని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షుడు రామగిరి సదానందం చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట శంకర్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో మండల ప్రధాన కార్యదర్శిగా ముప్పిడోజు రాజు, కోశాధికారిగా కొండపర్తి ప్రమోద్ చారి, ఉపాధ్యక్షుడిగా గుగ్గిళ్ళ మధుకర్, సహాయ కార్యదర్శిగా ప్రణీత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం వెంకటాపురం మండల అధ్యక్షుడు కందుకూరి రమేష్ చారి, కొండపర్తి నారాయణమూర్తి, బోనాల అశోక్, నరసింహమూర్తి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

# విలీనం నుంచి విభజన వరకు



చెన్నారావుపేట , జూన్ 1, మేజర్ న్యూస్ సూర్య : జూన్ 2.. తెలంగాణ రాష్ట్రం అవతరించిన రోజు. 40 ఏళ్ల సుదీర్ఘ పోరాటం అనంతరం 2014లో తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరింది. ఆంధ్ర తో హైదరాబాదు ప్రాంతం విలీనం అయినప్పటి నుంచి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు వరకు జరిగిన సుదీర్ఘ పోరాటం కొనసాగింది. 1948: నిజాం పాలనలో ఉన్న హైదరాబాదు రాష్ట్రం పోలీస్ చర్యతో భారత్ లో విలీనం అయింది. అప్పటినుంచి ఎనిమిదేళ్లపాటు హైదరాబాద్ ప్రత్యేక రాష్ట్రం గా కొనసాగుతుంది. 1956: ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలను కలిపి ప్రత్యేక రాష్ట్రం గా ఏర్పాటుచేసే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఇరు ప్రాంతాల నేతలతో చర్చలు జరిపింది. పెద్దమనుషులు ఒప్పందం తో హైదరాబాద్ రాష్ట్రాన్ని ప్రత్యేక రక్షణలు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది. 1969 : పెద్దమనుషుల ఒప్పందంలోని రక్షణలో అమలు కావడం లేదని భావించిన తెలంగాణ ప్రజలు తొలిసారిగా ఉద్యమించారు. పోలీసుల కాల్పుల్లో 300 మంది చనిపోయారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ప్రజా సమితి పార్టీ స్థాపించారు. 1973: మీరు ప్రాంతాల మధ్య సయోధ్య కుదిరించేందుకు నాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ ఆరు సూత్రాల పథకాన్ని ప్రతిపాదించారు. దీంతో తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాల్లో ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన ఉద్యమాలు ఆగిపోయాయి, 2001: తెలుగుదేశం పార్టీ నుంచి బయటికి వచ్చిన ఆ పార్టీ శాసనసభ్యు లు కే. చంద్రశేఖర రావు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటు చేశారు. తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ తదితర మేధావులు కేసిఆర్ కు మద్దతు నిలిచారు. 2009: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. ఆయన దీక్షకు తెలంగాణ వాదులు, విద్యార్థులు, ప్రజాసంఘాల మద్దతు తెలిపాయి. తెలంగాణలో ఉద్యమం ఊపందుకుంది. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి శ్రీకాంతచారి ఆత్మబలిదానం చేసుకున్నారు. కెసిఆర్ దీక్షతో తెలంగాణలో పరిస్థితి ఉధృతంగా మారింది. తెలంగాణ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటామని డిసెంబర్ 9న కేంద్రం ప్రకటించింది. 2010 : తెలంగాణ ఏర్పాటుపై ఆంధ్ర ప్రాంతం నుంచి వ్యతిరేకత రావడంతో తెలంగాణ ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం జస్టిస్ శ్రీకృష్ణ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ రెండు ప్రాంతాలను సందర్శించి తన నివేదికలో ఆరు రకాల ప్రతిపాదనలు చేసింది. 2011,2012 : శ్రీకృష్ణ కమిటీ రిపోర్టు ఇరు ప్రాంతాలను సంతృప్తి పరచలేకపోయింది. ప్రొఫెసర్ కోదండరాం నేతృత్వంలో తెలంగాణ రాజకీయ ఐక్య కార్యచరణ కమిటీ ఏర్పడింది. వివిధ పార్టీలు ప్రజా సంఘాలు కలిసి మిలియన్ మార్చ్ సాగరహారం, చలో అసెంబ్లీ సకల జనుల సమ్మె తదితర రూపాల్లో నిరసనలు తెలుపుతూ ఉద్యమాలు చేశారు. 2013 : హైదరాబాద్ రాజధానిగా 10 జిల్లాలలో కూడిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. సి డబ్ల్యూ సి నిర్ణయానికి అనుకూలంగా తెలంగాణ బిల్లుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం ముద్ర వేసింది. 2014 : అసెంబ్లీలో తెలంగాణ బిల్లుపై చర్చ జరిగింది. బిల్లును వ్యతిరేకిస్తూ అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానానికి శాసనసభ ఆమోదం తెలిపింది.

### ఘనంగా రాష్ట్ర అవతరణ ఉత్సవాలు

తెలంగాణ అవతరణ దినోత్సవం అనేది తెలంగాణ రాష్ట్ర అవతరణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ పండుగ ఈ రోజున హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అవతరణ ఉత్సవాలు జరుగుతాయి, మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ రంగాల్లో కృషి చేసిన వారికి తెలంగాణ రాష్ట్ర విభవ పురస్కారాలు అందించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ముఖ్యంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మొదటగా ప్రగతిభవంలో జాతీయ పథకాన్ని ఎగురవేస్తారు. తర్వాత గన్ పార్క్ అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించి. అనంతరం నాంపల్లిలోని పబ్లిక్ గార్డెన్ జరిగిన తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొని ఉదయ 9 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించి. అవతరణ దినోత్సవ సందేశాన్ని అందిస్తాడు. రాష్ట్ర అవతరణ దినోత్సవ నేపథ్యంలో తెలంగాణ సచివాలయం, శాసనసభ, హైకోర్టు, రాజ్ భవన్, రవీంద్ర భారతి, ఇతర భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరిస్తారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీని జాతిపితగా ప్రకటించాలి

## డాక్టర్ రాజేశ్వర ప్రసాద్



పరకాల, జూన్ 01, మేజర్ న్యూస్ సూర్య: తొలి మలిదశ తెలంగాణ ఉద్యమాల్లో అన్ని తానై ముందు నిలిచిన నిక్కాన తెలంగాణ పోరాట యోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ ని తెలంగాణ జాతిపితగా ప్రభుత్వం ప్రకటించాలని పరకాల పోప అధ్యక్షుడు డాక్టర్ పి రాజేశ్వర ప్రసాద్ డిమాండ్ చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణం ఉన్నంత వరకు పోరాడిన బాపూజీని ప్రభుత్వం గుర్తించి అధికారికంగా జాతిపితగా గౌరవించాలని ఆయన కోరారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా బాపూజీ భావజాల వ్యాప్తి కోసం జరుగుతున్న కార్యక్రమాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజు బాపూజీ విగ్రహాల వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించాలని ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం సాయంత్రం పరకాలలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద పోస్టర్లు కరపత్రాలను డాక్టర్ రాజేశ్వర ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కొండా లక్ష్మణ్ బాపూజీ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా కన్వీనర్ మెండు.రవీందర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేశ్వరప్రసాద్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఆ తర్వాత హైదరాబాద్ సంస్థాన విముక్తి పోరాటంలో ముందు నిలిచిన కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవికి రాజీనామా



చేసిన తెలంగాణ వాది అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణం ఉన్నంతవరకు పోరాడి తన ఇంటిని ఆస్తులను ఉద్యమానికి త్యాగం చేసిన గొప్ప త్యాగధనుడు కొండ లక్ష్మణ్ బాపూజీ అని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆయనను గుర్తించి అధికారికంగా తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని రాజేశ్వర ప్రసాద్ డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం బాపూజీకి భారత రత్న ప్రకటించాలని ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని డాక్టర్ రాజేశ్వర ప్రసాద్ కోరారు. కార్యక్రమంలో పరకాల పట్టణ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు బాసని దయాకర్, దాసరి బిక్షపతి, పద్మశాలి ఫైనాన్స్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు రాచర్ల అశోక్ తౌటమ్ మధుసూదన్, పద్మశాలి ట్రస్ట్ బోర్డ్ ప్రధాన కార్యదర్శి చిదురాల దేవేందర్, పోపా ప్రధాన కార్యదర్శి దుంపేటి నాగరాజు, ట్రస్టు బోర్డు సభ్యులు మెరుగు శ్రీనివాస్, దార్న కుమారస్వామి, పట్టణ పద్మశాలి సంఘం నాయకులు ఆడెపు కుమారస్వామి, పెగడ సంపత్, చల్లా లక్ష్మణ్, శాయంపేట పద్మశాలి సంఘం నాయకుడు బింగి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు



## శ్రీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులతో అందరూ బాగుండాలి

### బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి



టేకుమట్ల జూన్ 01 మేజర్ న్యూస్ సూర్య : శ్రీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ బాగుండాలని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం అంకుషాపురం సోమనపల్లి గ్రామ శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి పాల్గొని శ్రీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు పొందడం జరిగింది ఈ సమయంలో ఆలయ కమిటీ సభ్యులు ఏనుగుల రాకేష్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంలో ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ హనుమంతుడు హిందూ సంస్కృతిలో అత్యంత గౌరవనీయమైన దేవుళ్ళు ఒకరు. అపారమైన బలం, అచంచలమైన భక్తి మరియు అపరిమిత జ్ఞానానికి ప్రసిద్ధి చెందిన హనుమాన్ జీ హిందూ పురాణాలలో మరియు ఆధ్యాత్మిక అభ్యాసాలలో ముఖ్యమైన పాత్ర పోషించాడని అన్నారు. ఆలయ పున ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభయాంజనేయుని శుభ ఆశీస్సులు కలిగి సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు ఈ సందర్భంగా ఈ గొప్ప ఆలయ పునః ప్రతిష్ట కార్యక్రమంలోనికి ఆహ్వానం పలికినందుకు కమిటీ సభ్యులందరికీ ఉమ్మడి గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలపడం జరిగింది. వారి వెంట సోమనపల్లి సర్పంచ్ ఉద్దమారి మహేష్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, పిఎసిఎస్ డైరెక్టర్ మారం లింగారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు నందికొండ రామ్ రెడ్డి, తోట వినయ్ సాగర్, పోతనవేన ఐలయ్య, దేవేందర్ పటేల్ వీసం బారత్ రెడ్డి, పిన్నింటి మణిదీప్ రావు, పెంట రమేష్, పెద్దోజు రమణాచారి మంద అశోక్, చిక్కుల రవి, మేకల శ్రీకాంత్, గిర వేణ కిరణ్, గిరవేణ భాస్కర్ అంతనగిరి దేవేందర్, మేకల అనిల్, ఉమ్మడి గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ కు ఘన స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే చల్లా

పరకాల, జూన్ 01, మేజర్ న్యూస్ సూర్య: అమెరికాలోని డల్లాస్ నగరంలో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ సభకోసం డల్లాస్ లోని హయత్ రెసిడెన్సీ చేరుకున్న మాజీ మంత్రి కేటీఆర్ కి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఘన స్వాగతం పలికారు.



# వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

### వేడుకల ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

పరకాల, జూన్ 01, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఇందుకోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు.ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో నేడు సోమవారం నిర్వహించబోయే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి






ఎమ్మెల్యే రేపూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి పథకం లబ్ధిదారుల వివరాలు ఫోటో గ్యాలరీ రూపంలో ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే జూన్ 2వ తేదీన పరకాల నియోజకవర్గంలోని లబ్ధిదారులకు మార్కెట్ యార్డ్ ఆవరణలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు, కొత్త రేషన్ కార్డులు, నిరుద్యోగ యువతీ యువకులకు రాజీవ్ వికాసం కి సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను అందజేయనున్నట్లు ఎమ్మెల్యే రేవూరి తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలంతా క్షేమంగా ఉండాలి

### శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ సిరికొండ

టేకుమట్ల జూన్ 01 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్ సోమనపల్లి గ్రామాలలో పునః ప్రతిష్టించబడుతున్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఎల్లవేళలా క్షేమంగా ఉండాలని ఆ భగవంతున్ని వేడుకుంటున్నానని శాసనసభ తొలి మాజీ స్పీకర్, ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం అంకుశాపూర్ సోమనపల్లి గ్రామాలలో శ్రీ అభయాంజనేయ ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ అభయాంజనేయ స్వామి హిందూ సంస్కృతిలో అత్యంత అపారమైన బలం, అచంచలమైన భక్తి గల వారిని, అభయాంజనేయ స్వామిని భక్తితో కొలిస్తే భోగభాగ్యాలు కలుగుతాయని, భయములు తొలగిపోతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పోతన వేణి ఐలయ్య, సోమనపల్లి మాజీ సర్పంచ్ ఉద్ద మారి మహేష్



యాదవ్, అంకుషాపూర్ మాజీ సర్పంచ్ నందికొండ రమాదేవి రామ్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మండల యూత్ నాయకులు తోట వినయ్ సాగర్, టిఆర్ఎస్ నాయకులు పోతన వేణి అరుణ్ కుమార్, శ్రీ అభయాంజనేయ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ఇంటి కలల సౌధం ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యం

### పేద కుటుంబానికి పెద్ద పండుగ ఇచ్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

### ఇళ్ళలో పైసలు వసూలు చేశారని చెప్తే పాతిక వేల బహుమానం

### ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇల్లు

### పదేళ్ల పాలనలో ఒక్క ఇల్లు ఇవ్వని ఘనత గత పాలకులది

### 660 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే, మేయర్, కమిషనర్

హనుమకొండ, జూన్ 01, మేజర్ న్యూస్ సూర్య:పేద ప్రజల జీవితాల్లో నేడు అసలైన పండుగ వాతావరణం కనిపిస్తుందని, ఇంటి కలల సౌధం ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యం అయిందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా పశ్చిమ నియోజవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసిన క్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, నగర కమీషనర్ అశ్విని తానాజీ వాకడేలతో కలసి 660 మంది లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణ మంజూరు పత్రాలను ఎమ్మెల్యే నాయిని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ పదేళ్లలో పరిపాలించిన పాలకులు ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవు అని అన్నారు.ఇప్పట్లో ఎన్నికలు లేవు కానీ మీ సంక్షేమంపై దృష్టి సారించామని తెలిపారు. గెలిచిన మరుసటి రోజు నుంచే ప్రజల్లో ఉంటున్నామని పేర్కొన్నారు. అర్హులకు మాత్రమే ఇళ్లు ఇచ్చేలా ప్రభుత్వ యంత్రాంగం, ప్రతినిధి బృందం ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ళ



కోసం ఎవరికి డబ్బులు ఇచ్చిన సహించేది లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ వారైన, అధికారైన డబ్బులు తీసుకున్నట్టు తెలియజేస్తే పాతిక వేలు ఇస్తానని ప్రకటించారు. ప్రజా ప్రభుత్వంలో అర్హులకు న్యాయం చేయాలనేదే నా ఆకాంక్ష అని, స్మార్ట్ సిటీ నిధులను సద్వినియోగం చేసుకోవాలని మేము ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రోడ్డు చిరు వ్యాపారులకు అండగా ఉంటామని పేర్కొన్నారు. ప్రతిపక్షాల మోసపూరిత మాటల వలలో పడవద్దని, ఇందిరమ్మ ఇండ్లలో అర్హులకు కొన్ని చోట్ల ఎంపిక కాలేదని నా దృష్టికి వచ్చిందని, అర్హత ఉండి పేరు రాని వారికోసం ప్రత్యేకంగా ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్


ములుగు, సూర్య ప్రతినిధి జూన్ 1 (మేజర్ న్యూస్): రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. జూన్ 2 తేదీ జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని ఆదివారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 2 వ తేదీ ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. పండుగ వాతావరణం లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని, గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిషరించాలని సూచించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు-2025 సందర్భంగా జరుగనున్న కార్యక్రమాల వివరాలు.. ఉదయం 8.45 గంటలకు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంకు జిల్లా ఎస్పి చేరుకుంటారు. ఉదయం 8.50 నిమిషాలకు జిల్లా కేంద్రంలోని తంగేడ మైదానం కు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ చేరుకుంటారు. ఉదయం 9 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేస్తారు. ఉదయం 9:05 నిమిషాలకు మంత్రి సీతక్క గౌరవ వందనం స్వీకరిస్తారు. ఉదయం 9.10 నిమిషాలకు జిల్లా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం గురించి ప్రసంగిస్తారు. ఉదయం 9.30 నిమిషాలకు కార్యక్రమం ముగుస్తుంది. ఈ వేడుకలకు అధికారులు, ప్రజలు, విద్యార్థులు, మీడియా ప్రతినిధులు హాజరుకావాలని తెలిపారు.



# తొర్రూర్ లో భారీ మొత్తంలో పట్టుబడ్డ పచ్చి రొట్ట ఎరువు విత్తనాలు

### వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్

తొర్రూర్ జూన్ 1 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక పట్టణ కేంద్రంలో భారీ మొత్తంలో పచ్చి రొట్ట విత్తనాలు స్వాధీనం చేసుకున్నట్లు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ పత్రికా ప్రకటనలో వెల్లడించారు. ఆదివారం తొర్రూర్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చందవాడ ఉపేంద్ర అనే వ్యక్తి వ్యవసాయ సంస్థల నుండి అక్రమ మార్గాల ద్వారా పచ్చి రొట్ట విత్తనాలు సేకరించి రైతులకు సబ్సిడీ ఆధారంగా పంపిణీ చేయడానికి బ్లాక్ మార్కెట్ కు మళ్లిస్తున్నట్లు సమాచారం స్థానిక పోలీసులకు అందడంతో దర్యాప్తు చేపట్టి చదలవాడ ఉపేందర్ ఇంటికి వెళ్లి తనిఖీలు చేయగా 106 బస్తాల పచ్చి రొట్ట ఎరువు విత్తనాలు, పట్టు పడ్డాయని, ఒక్కొక్కటి దాదాపు 60 కిలోల బరువు కలిగిన బస్తాల్లో, నింపి ఉన్నాయని సుమారు 63 క్వింటాల బరువు కలిగి ఉన్నాయని, మార్కెట్



విలువ ప్రకారం సుమారు 4.5 లక్షలు అని ఎస్పీ తెలిపారు. ఈ పచ్చి రొట్ట ఎరువు విత్తనాలు రెండు ట్రాలీ ఆటోలు టీఎస్ 29 పిఏ 72 25 అహి క్ లేలాండ్ దీని డ్రైవర్ భూక్య వీరన్న తో పాటు టీఎస్ 24 టీ 2001 అశోక్ లేలాండ్ దోస్త్ ఎల్ ఎస్ డ్రైవర్ బానోతు సురేష్ తో పాటు ఇట్టి విత్తనాలను



తరిగొప్పుల ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం సురేష్ బచ్చన్నపేట, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం అనే శ్రీనివాస్ రెడ్డి నుండి తక్కువ ధరకు క్వింటాకు 8000 వేల కి కొనుగోలు చేస్తున్నాడు దాన్ని నరసరావుపేటలోని శేషాద్రి అనే వ్యక్తికి క్వింటాలు కు 12000 కి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నాడు అని తెలిపారు. ఈ విషయమై పిఎస్ తొర్రూర్ లోని ఈసీ యాక్ట్ లోని క్రైమ్ నెంబర్ 162/2025 యు/ఎస్ 318(4), 316(2) బి ఎన్ ఎస్ , సెక్షన్ 7 వీరిపై కేసు నమోదు



చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు. పోలీస్ కస్టడీలో లో ఉన్న నిందితులు, చదలవాడ ఉపేందర్ తొర్రూర్ నివాసి, శ్రీనివాస్ రెడ్డి ఏజెంట్ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం బచ్చన్నపేట, సురేష్ ఏజెంట్ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం తరిగొప్పుల, భూక్య వీరన్న డ్రైవర్ సురేష్ డ్రైవర్ వీరిపై కేసు నమోదు చేయడం జరిగిందని, ప్రధాన నిందితుడు శేషాద్రి నీ పట్టుకోవడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని ఎస్పీ తెలిపారు. అదేవిధంగా గ్రామీణ రైతులు, ఇలాంటి దళారుల దగ్గర మోసపోకుండా, నకిలీ విత్తనాలు నకిలీ ఎరువులు కొనుగోలు చేయకుండా జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ తెలిపారు. ఎవరైనా ఇలాంటి వ్యక్తులు, ఎక్కడ తారాసపడిన, నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిసిన, వెంటనే పోలీసు వారికి కానీ, వ్యవసాయ అధికారులు గాని సమాచారం అందించాలని, ఆయన తెలిపారు. అనంతరం పచ్చి రొట్ట ఎరువు విత్తనాలు పట్టుకున్న తొర్రూరు పోలీసులైన ఎస్సై ఉపేందర్ ను సీఐ గణేష్ ను ఏఎస్ఐ గోపీచంద్ ను పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# పాలకుర్తి లో తెలంగాణ తల్లి విగ్రహ రగడ

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఉషా దయాకర్ రావు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ**

**బిఆర్ఎస్ నాయకులు పోలీసుల మధ్య తోపులాట**

**స్వల్ప అస్వస్థత కు గురైన ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు**

**వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య కు పిటిషన్ ఇచ్చిన బిఆర్ఎస్ నాయకులు**



పాలకుర్తి జూన్ 01 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. మొదటగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పార్టీ కార్యాలయం నుండి రాజీవ్ చౌరస్తా నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు హాజరయ్యారు. ర్యాలీ పాలకుర్తి రాజీవ్ చౌరస్తా మీదుగా పాలకుర్తి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ తీయడం జరిగింది. ఈ ర్యాలీలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు




అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. పాలకుర్తి నియోజకవర్గం లోని 6 మండలాల నాయకులతో పోలీస్ స్టేషన్ కు చేరుకున్న ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావుని పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు బిఆర్ఎస్ నాయకులకు మధ్య తోపులాట జరిగింది. దీనితో స్వల్ప అస్వస్థతకు ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు గురయ్యారు. ఆందోళనకు గురైన బిఆర్ఎస్ శ్రేణులు పోలీసులు గో బ్యాక్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఉషా దయాకర్ రావు మాట్లాడుతూ ఓటు హక్కు లేని ఎన్నారై ఝాన్సీ రెడ్డికి పోలీసులు స్టేషన్లో రాజ మర్యాదలు చేయడం ఎంతవరకు సమంజసమని ఆమె అన్నారు. నన్ను పోలీస్ స్టేషన్ గేటు వద్ద ఆపుతారా అని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ హయాంలోనే సమర్థవంతమైన పాలన కొనసాగిందని, కాంగ్రెస్ హయాంలో అక్రమ అరెస్టులు కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని ఆమె అన్నారు. మేము అన్ని రాసి పెట్టుకుంటాం మీకు వడ్డీతో సహా చెల్లిస్తామని ఆమె అన్నారు. పాలకుర్తిలో పోలీసు రాజ్యం నడుస్తుందని, అమెరికా ఎన్నారై ఝాన్సీ రెడ్డి తన కోడలు ఎమ్మెల్యే యశస్విని పక్కకు పెట్టి రాజకీయ కక్షతో బిఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టిస్తున్నారని ఆమె ఆరోపించారు. అధికారం ఎవరికి సొంతం కాదని ఆమె అన్నారు. తమ నాయకులపై దాడి చేసి గాయపరిచిన కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆమె తెలిపారు.చివరికి ఉద్రిక్త వాతావరణంలో పార్టీ నాయకులతో కలిసి పోలీస్ స్టేషన్ కు వెళ్లి వర్ధన్నపేట ఏసిపి అంబటి నర్సయ్య కు ఆమె పిటిషన్ ఇచ్చారు. అనంతరం నిన్న జరిగిన కాంగ్రెస్ దాడుల్లో గాయాల పాలైన,పాలకుర్తి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నియోజకవర్గ సోషల్ మీడియా నాయకుడు జోగు గోపిని పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గంలోని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, మాజీ జెడ్పిటిసిలు,మాజీ ఎంపీపీలు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు,యువజన నాయకులు,సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.





## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



టేకుమట్ల జూన్ 01 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని గర్మిళ్లపల్లి ఉన్నత పాఠశాలలో 1993–94 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఆసిరెడ్డిపల్లి గ్రామంలోని అమ్మ గార్డెన్లో ఆత్మీయ అపూర్వ సమ్మేళనం గా కలిశారు. ఈ సందర్భంగా వారు ఒకరు నగరు ఆత్మీయ పలకరింపుతో ఆలింగణం చేసుకున్నాడు, అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా శాలువాతో సత్కరించి, గురువుల ఆశీర్వాదాలు పొందారు. గత 31 సంవత్సరాలుగా చదువుకున్న పూర్వ విద్యార్థులందరూ ఒకే చోట మళ్లీ కలుసుకొని ఆత్మీయ పలకరింపులతో ఆనందానికి అవధులు లేకుండా వ్యవహరించారు. ఈ సందర్భంగా అమ్మ గడ్డంలో సందడి వాతావరణం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పీజీహెచ్ఎం పొలాల తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు రాజయ్య, ఇంద్రసేనారెడ్డి, వెంకటేశ్వర్లు, గర్మిళ్లపల్లి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

గణపురం, జూన్ 01 మేజర్ న్యూస్ సూర్య : గణపురం ఉన్నత పాఠశాలలో 1995– 96 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఉన్నత పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఒకరి నొకరు ఆత్మీయ పలకరింపుతో ఆలింగణం చేసుకున్నారు, 30 సంవత్సరాలుగా చదువుకున్న పూర్వ విద్యార్థులందరూ ఒకే చోట మళ్లీ కలుసుకొని వారి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు తమ కుటుంబ నేపథ్యాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమాన్ని బాబా, అజయ్, వొల్లాల క్రిష్ణ గౌడ్,బండి గోపి పసునూటి బాలరాజు కోరే రమేష్ బోయిని సాంబయ్య ,పద్మ సునీత, సరిత శ్రీనివాస్, రామ రావు లు ఆధ్వర్యంలో నిర్వహించారు.




## ఆపరేషన్ సిందూర్ లో పాల్గొన్న

# జవానుకు ఘన సన్మానం

**ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా పూర్తి చేసిన సట్ల హరీష్ గౌడ్ కు ఘన స్వాగతం పలికిన బందెల రమేష్ బాబు వినోద్ కుమార్**



సంగెం, జూన్ 01 (మేజర్ న్యూస్ సూర్య): ఆపరేషన్ సిందూర్ భారత సైనిక దళాలు ప్రదర్శించిన అపూర్వ ధైర్య సాహసాలు ప్రతి భారతీయుడినీ గర్వపడేలా చేశాయని బందెల రమేష్ బాబు పేర్కొన్నారు. ఆదివారం రోజు ఎల్గూర్ రంగంపేట గ్రామంలో ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రముఖులు బందెల అంజలి రమేష్ బాబు వారి కుటుంబ సభ్యులు, పెద్ద గోని రజిని వినోద్ కుమార్ కుటుంబ సభ్యులు తదితరులు హాజరై హరీష్ గౌడ్ కు పూలమాలవేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.రమేష్ బాబు మాట్లాడుతూ...వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లందు గ్రామానికి చెందిన ఆర్మీశూర వీరుడు సట్ల హరీష్ గౌడ్, భారత సైన్యంలో సేవలందిస్తూ ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్లో అత్యంత సాహసోపేతంగా పాల్గొన్నారు. ఈ ఆపరేషన్లో ఆయన వందల కొద్దీ పాకిస్తాన్ ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసి, దేశ రక్షణలో కీలకమైన పాత్ర పోషించారు. శత్రుదేశానికి కోలుకోలేని దెబ్బ గూర్చిన సైనికుడు హరీష్ గౌడ్ ఘనవిజయం సాధించడమే కాకుండా, భారత సైనిక దళ వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు.ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం యావత్తూ ఒక్క తాటిపైకి వచ్చిందని అన్నారు. ఉగ్రవాద శిబిరాలపై మన సైన్యం కచ్చితత్వం తో కూడిన దాడులు చేయడం అద్భుతం అని కొనియాడారు.వినోద్ కుమార్ మాట్లాడుతూ...ఆపరేషన్ సిందూర్ కేవలం ఒక సైనిక ఆపరేషన్ కాదని.. బలీయమైన శక్తిగా ఎదుగుతున్న భారతావనికి అసలైన ప్రతీక అని వివరించారు. ప్రపంచ వేదికపై మన శక్తి సామర్థ్యాలు, సంకల్పం, పెరుగుతున్న బలాన్ని ఈ ఆపరేషన్ కళ్లకు కట్టిందని హర్షం వ్యక్తంచేశారు. ఉగ్రవాదంపై ప్రపంచం సాగిస్తున్న పోరాటంలో ఆపరేషన్ సిందూర్ ఒక టర్నింగ్ పాయింట్ అని అభివర్ణించారు. ఉగ్రవాదాన్ని సహించే ప్రసక్తే లేదంటూ మరోసారి దృఢంగా చాటిచెప్పామని పేర్కొన్నారు.ఆపరేషన్ సిందూర్ భారతీయుల్లో దేశభక్తి భావనను మరింత పెంపొందించిందని అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నేడు దేశమంతా ఏకమైందని, ఉగ్రవాద భూతం అంతం కావాలన్న సంకల్పం వారిలో ఏర్పడిందని ఉద్ఘాటించారు. మన ఉమ్మడి శక్తిని, దేశభక్తిని చాటాల్సిన సమయం ఇదేనని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని, దేశ సేవలో భాగమవ్వాలనే స్ఫూర్తిని కలిగిస్తుందని గ్రామ ప్రముఖులు అభిప్రాయపడ్డారు.





# సివిల్ జడ్జి ని సన్మానించిన నాగుర్ల



హనుమకొండ, జూన్ 01, మేజర్ న్యూస్ సూర్య: సివిల్ జడ్జిని ఆదివారం నాగుర్ల ఘనంగా
సన్మానించారు.హనుమకొండలోని వడ్డేపల్లి లో నివాసముంటున్నటువంటి గోపాల్ పూర్ గ్రామ వాస్తవ్యులు, ఆరె కుల ముద్దు బిడ్డ లడే రాజు ఇటీవల ప్రకటించినటువంటి జూనియర్ సివిల్ జడ్జ్ రాత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి, సివిల్ జడ్జిగా ఎంపికైన సందర్భంగా వారి నివాసానికి తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు వెళ్లి వారికి పూల మొక్క ఇచ్చి శాలువా తో ఘనంగా సన్మానించారు. కష్టపడి చదివించినటువంటి వారికి, వారి తండ్రి మోహన్ రావుకు కూడా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరె కుల సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్,ఆరె కుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మోటె చిరంజీవి, జిల్లా నాయకులు, మాజీ సర్పంచ్ లడే గోపాల్,విద్యావంతుల వేదిక జిల్లా నాయకులు లడే గుణాకర్ తదితరులు పాల్గొన్నారు.





# నేటి ప్రజావాణి రద్దు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్, జూన్ 01, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ జిల్లా కలెక్టరేట్లో సోమవారం (నేడు) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల నేపథ్యంలో ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కలెక్టర్ కోరారు.

# జిల్లా కేంద్రంలో ఘనంగా సైకిల్ డే



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జూన్ 01 మేజర్ న్యూస్: జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రపంచ సైకిల్ డే సందర్భంగా యువజన క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు గౌడ్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి



జిల్లాలోని స్థానిక కృష్ణ కాలనీ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు సైకిల్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. భూపాలపల్లి మచ్చ ఎస్ఐ సాంబమూర్తి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్, ఖేలో ఇండియా కోచ్ శ్రీనివాస్ రెడ్డి, కోచ్ ఐశ్వర్య, క్రీడా కారులు పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి రద్దు

**కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే**

వరంగల్ టౌన్, జూన్ 01, మేజర్ న్యూస్ సూర్య: జూన్ 2(నేడు) జిడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల నేపథ్యంలో రద్దు చేస్తున్నట్లు జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడేనేడోక ప్రకటనలో తెలిపారు.ఇట్టి విషయాన్ని గమనించి గ్రేటర్ వరంగల్ నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు బల్దియా కార్యాలయానికి రాకూడదని కమిషనర్ కోరారు.



## వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, జూన్ 01, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించా లని ఇందుకోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలనిజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఆదివారం ఖిలా వరంగల్ లోని ఖుష్ మహల్ మైదానంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిప్యూటీ సిటీ పోలీస్ కమిషనర్ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణిలతో కలసి పరిశీలించారు. సభా వేదిక వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాలపై చేసే ఏర్పాట్లను పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ పతాకం ఎగురవేయడానికి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, గృహ నిర్మాణాల శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గణపతి, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, తహసిల్దార్ నాగేశ్వరరావు, మున్సిపల్ ఎం హెచ్ ఓ రాజేష్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కంపు కొడుతున్న కమలాపూర్ రాజకీయాలు

### పార్టీల రాజకీయాల మధ్య నలిగిపోతున్న ప్రజలు

### విలువలతో కూడిన రాజకీయాలను పాతరేసిన నేతలు

### మండలానికి రావాలంటే బెంబెలెత్తిపోతున్న అధికారులు




కమలాపూర్ జూన్ 01 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం రాజకీయాలు 2014 ముందు రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా ఉండినవి. కమలాపూర్ నియోజకవర్గం ఉన్న సమయంలో అప్పటి ఎమ్మెల్యేలుగా ఉన్న ముద్దాసాని దామోదర్ రెడ్డి, ఈటల రాజేందర్ విలువలతో కూడిన రాజకీయాలు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు క్యాబినెట్ లో మంత్రిగా పనిచేసిన ముద్దాసాని దామోదర్ రెడ్డి కమలాపూర్ కి ఎంతో కీర్తిని తీసుకువచ్చారు. కింది స్థాయి నాయకత్వం కూడా అలానే పని చేసేది. 2004 లో జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ ముద్దాసాని దామోదర్ రెడ్డిని ఓడించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ధ్యేయంగా ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నాయకత్వంలో వినూత్న నిరసనలతో కమలాపూర్ రాజకీ యాలు రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా వివిధ రాజకీయ పార్టీల నేతలు, విద్యార్థి సంఘ నేతలు ఒక్కతాటి పైకి వచ్చి ఉద్యమాలు నిర్మించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత మంత్రిగా ఈటల రాజేందర్ కమలాపూర్ మండలాన్ని అభి వృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లిన కొద్ది మంది కిందిస్థాయి రాజకీయ నాయ కుల అత్యుత్సాహం కారణంగా చాలామంది ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోక తప్పలేదు. గ్రామాల అభివృద్ధిని పక్కన పెట్టి వ్యక్తి గత దూషణలకు పోతూ వివిధ పార్టీలలో ఉన్న నేతలు వారి స్థాయి ని తగ్గించుకుంటున్న పరిస్థితి ఏర్ప డింది. గ్రామాల అభివృద్ధికి తోడ్పాటును అందించాల్సింది పోయి అభివృద్ధిలో కూడా రాజకీయాలు చేస్తూ నీచ బుద్ధిని చూపించుకుంటున్నారు. కమలాపూర్ రాజకీయాల నడుమ అధికారులు స్వేచ్ఛగా పనిచేయలేని పరిస్థితి నెలకొంది. అధికార పక్షం,ప్రతిపక్షం అంటూ మా మాటే నెగ్గలంటూ మా వారికే సంక్షేమ ఫలాలు అందాలంటూ అధికారులపై ఒత్తిడి చేస్తూ వారి విధులకు భంగం కలిగించిన సందర్భాలు అనేకం. అలాంటి పరిస్థితుల్లో అధికారులు కమలాపూర్ మండలానికి రావాలంటేనే దడ పుడుతుందనుకుంటున్న అధికారులు ఎందరో ఉన్నారు. అధికార పార్టీ నేతల మాట వింటే అధికారి అవినీతి చేశాడంటూ ప్రతిపక్ష నేతలు ఆందోళనలు చేయడం సస్పెండ్ చేయాలంటూ డిమాండ్ చేయడం అలా అని ఇరువురిని గౌరవించి బాధ్యతలు నిర్వహిస్తే అధికార పార్టీ నేతలు వారి అధికారాన్ని ఉపయోగించి బదిలీలు చేయించడం పరిపాటి అయిపోయింది. ఇలాంటి రాజకీయాల వలన సంక్షేమ పథకాలకు అర్హులైన వారికి ఫలాలు అందడం గగనంగా మారింది. కొందరి స్వార్థ రాజకీయ నాయకుల ప్రయోజనం కోసం అధికారులతో పాటు ప్రజలు కూడా తలలు పట్టుకుంటున్నారు. విలువలతో కూడిన రాజకీయాలు మళ్లీ రావాలంటూ ప్రజలు కోరుకుంటున్నారు.

### స్థానిక ఎన్నికల్లో యువ నాయకత్వాన్ని కోరుకుంటున్న ప్రజలు

స్థానిక ఎన్నికల్లో గెలవడం కోసం డబ్బును మద్యాన్ని విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ ప్రజలను మొద్దులుగా తయారు చేసి గెలిచిన తరువాత కుర్చీలో కూర్చుని గ్రామాభివృద్ధిని పక్కన పెట్టి ఎన్నికల్లో ఖర్చు చేసిన డబ్బును రికవరీ చేసుకోవడం పంచాయతీ ల పేరుతో కాలం వెళ్లదిస్తుంటారు అని పలువురు విమర్శలు చేస్తున్నారు. డబ్బు మద్యంతో గ్రామ అభివృద్ధి కుంటిపడిపోతుందని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత ను ప్రోత్సహించి ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోవాలని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. గ్రామాల్లో యువత పోటీకి సిద్ధంగా ఉండడంతో ప్రజలు కూడా వారి వెంట నడవటానికి ముందుకు వస్తున్నారు. యువ నాయకత్వం తో అయిన కమలాపూర్ మండలానికి మంచి పేరు తీసుకురావాలని మేధావులు వివిధ పార్టీల అధినాయకత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. కంపు కొడుతున్న కమలాపూర్ రాజకీయాన్ని వివిధ రాజకీయ పార్టీల అధినాయకత్వం మంచినీతో శుద్ధి చేస్తుందా ? లేదా ప్రజలకు ఊపిరాడకుండా చేస్తుందో చూడాలి మరి.

# తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, జూన్ 01, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతి ఒక్కరికి తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నేడు జూన్ 02 జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 9:45 గంటలకు ముఖ్య అతిథి గా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యా తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పిస్తారని తెలిపారు. 10 గంటల నుంచి 10:10 గంటల లోపు జాతీయ జెండాను ఆవిష్కరించాక, పోలీస్ శాఖచే గౌరవ వందనం స్వీకరిస్తారని పేర్కొన్నారు. అనంతరం 10:10 గంటల నుంచి 10:30 గంటల వరకు జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగ పాఠం చదివి వినిపిస్తారని తెలిపారు. 10:30 గంటల నుంచి 10:45 వరకు జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులతో తెలంగాణ రాష్ట్ర సాధనను స్ఫురింపజేసే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, 10:45 గంటల నుంచి 10:55 గంటల వరకు బహుమతుల ప్రధానం జరుగుతుందన్నారు.



10:55 గంటల నుంచి 11 గంటల వరకు ప్రభుత్వ శాఖలచే వివిధ అభివృద్ధి పథకాలపై ఏర్పాటు చేసిన స్టాల్స్ ల సందర్శన ఉంటుందని పేర్కొన్నారు.

# కులగణనలో లంబాడీల జనాభా బహిర్గతం చేయాలి



### ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్

### రాష్ట్ర కార్యదర్శి కృష్ణ నాయక్

### జిల్లా అధ్యక్షులు సమ్మయ్య నాయక్

### ఖమ్మం సదస్సు జయప్రదం చేయాలని కరపత్రాలు ఆవిష్కరణ

మల్హార్,జూన్ 01 మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ లో ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో లంబాడీల జనాభా బహిర్గతం చేయాలని ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి కృష్ణ నాయక్ లు డిమాండ్ చేశారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలంలోని అడ్వాలపల్లి గ్రామంలో ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు అజ్మీర సమ్మయ్య నాయక్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి జూన్ 8న ఖమ్మంలో నిర్వహించే లంబాడీల ఉద్యమ కార్యాచరణ సదస్సు కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గొర్ బోలి భాషను అధికారికంగా గుర్తించి, కేంద్ర ప్రభుత్వం 8వ షెడ్యూల్ లో చేర్చాలనిఖీఖీ ల 10% రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఖీఖీ ల రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం 7.5% నుండి 14%నికి పెంచాలి.శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని సాధారణ సెలవుదినం గా ప్రకటించాలని అన్నారు.

గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి, పోడు భూములకు పట్టాలు మరియు లావణి భూములకు పట్టాలు ఇవ్వాలని అలాగే ఏజెన్సీ ప్రాంతంలో 100% శాతం రిజర్వేషన్ అమలుతో పాటు నిరుద్యోగులకు ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ చేయాలనీ నిరుద్యోగుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధనకై గిరిజన ప్రజలు, మేధావులు, విద్యార్థులు, ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో నంగారాభేరి అజ్మీరా సమ్మయ్య నాయక్, అజ్మీరా బాలాజీ, బానోత్ రాజేందర్, అజ్మీరా శంకర్,అజ్మీరా సమ్మయ్య, అజ్మీరా రాజు, బానోత్ ఉక్యా నాయక్, అజ్మీరా క్రిష్ణ,బానోతు సమ్మయ్య, బానోత్ శ్రీధర్గార్లు,ఖమ్మం జిల్లా అధ్యక్షులు దశరథ్ నాయక్, జిల్లా నాయకులు. బానోత్ నందు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## జీపిఓ పరీక్షలో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన గొట్టం నరేష్



మల్హార్, జూన్ 01 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న తాడిచర్ల గ్రామానికి చెందిన గొట్టం నరేష్ కు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రామ పరిపాలన అధికారి (జిపిఓ) పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 42 ర్యాంకు భూపాలపల్లి జిల్లా స్థాయి ఫస్ట్ ర్యాంక్ సాధించడం పట్ల మల్హార్ తహసీల్దార్ కె రవి కుమార్ తో పాటు సహచర కార్యాలయ ఉద్యోగులు అభినందించి శాలువాతో సన్మానించారు.

### జెడి మల్లంపల్లి మండలంగా నామకరణం చేసిన మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు

### పోపా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏళ్ళ మధుసూదన్, చుంచు రమేష్





ములుగు, సూర్యప్రతినిధి జూన్ 1 (మేజర్ న్యూస్): ములుగు జిల్లాలో నూతనంగా మండలంగా ఆవిర్భవించిన మల్లంపల్లి మండలానికి కీర్తిశేషులు ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ మల్లంపల్లి వాస్తవ్యులు అయిన కుసుమ జగదీష్ పద్మ శాలి పేరుతో మల్లంపల్లి మం డలానికి జెడి మల్లంపల్లి మం డలం అని నామకరణం తో జీవో విడుదలైనందుకు పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు పోపా నాయకులు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. జగదీష్ తెలంగాణ ఉద్యమంలో అనేకమైన పోరాటాలు చేసి తన జీవితాన్ని త్యాగం చేసి తెలంగాణ ఆవిర్భావంలో ఒక కీలక పాత్ర పోషిస్తూ ఒక గొప్ప స్థాయికి ఎదిగి ములుగు జిల్లాకు మొట్టమొదటి జిల్లా పరిషత్ చైర్మన్ గా అనేక సేవలు చేసి తన స్వగ్రామం అయిన మల్లంపల్లి గ్రామాన్ని ఒక మండల కేంద్రంగా చేయాలని ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వానికి అనేకమైన ప్రతిపాదనలు పంపడం వల్ల ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వము మల్లంపల్లి గ్రామాన్ని మండలంగా కాంగ్రెస్ ప్రభుత్వం నుండి జీవో తెప్పించి నందుకు మంత్రి సీతక్కకు, మన ప్రియతమ సీఎం రేవంత్ రెడ్డికి పోపా (పద్మశాలి అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్) ములుగు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏళ్ళ మధుసూదన్, చుంచు రమేష్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం పక్షాన డాక్టర్ చందా మల్లయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి అయిన డాక్టర్ కూరపాటి రమేష్ పద్మశాలి, ప్రత్యేకమైనటువంటి కృతజ్ఞతలు అభినందనలు తెలియజేయడం జరిగింది.

### మంత్రివర్గంలో మున్నూరుకాపులకు అవకాశం కల్పించాలి



గణపురం రూరల్ జూన్ 01 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే మంత్రి వర్గ విస్తరణలో అత్యధిక జనాభా కలిగిన మున్నూరు కాపు ప్రజా ప్రతినిధులకు అవకాశం కల్పించాలని గణపురం మండల మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు పుప్పాల దీపక్ పటేల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మొదటి సారిగా మున్నూరుకాపులకు చోటు లేని మంత్రి వర్గం ఏర్పడిందని అన్నారు జరగబోయే మంత్రి వర్గ విస్తరణలో మున్నూరుకాపులకు అవకాశం ఇవ్వాలని కోరారు ఈసమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు జంగిలి శ్రీనివాస్ పటేల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గండు రమేష్ పటేల్ గణపురం టౌన్ ప్రెసిడెంట్ బోట్ల శ్రీనివాస్ పటేల్ సిరంగి రాజేశ్వరరావు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గుట్కా స్వాధీనం

గీసుగొండ జూన్ 1 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ నగరంలో గుట్కా స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఔమట్టెవాడకు చెందిన ఓ వ్యక్తి నిషేధిత గుట్కా విక్రయిస్తున్నాడనే సమాచారం మేరకు శనివారం టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీ చేశారు. సుమారు రూ.4,64,000 విలువైన గుట్కా, తంబాకు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు చెప్పారు. ఎవరైనా గుట్కా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ మధుసూదన్ హెచ్చరించారు.



## మాట నిలుపుకున్న మంత్రి వర్యులకి కృతజ్ఞతలు

### రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు అధ్యక్షులు బాదం ప్రవీణ్



వెంకటాపూర్(రామప్ప) జూన్ 1 మేజర్ న్యూస్ సూర్య : 2023 సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ప్రతిపక్ష నేత, ఉద్యమకారుడిపై గౌరవంతో మల్లంపల్లి మండలానికి జే.డి మల్లంపల్లి మండలం గా నామకరణం చేపిస్తానని ఇచ్చిన మాట ప్రకారం మల్లంపల్లిని జే.డి మల్లంపల్లి గా ప్రకటించిన సందర్భంగా మంత్రి సీతక్కకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. మల్లంపల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పి చైర్మన్, కీర్తిశేషులు కుసుమ జగదీష్ పేరుమీద(జేడీ మల్లంపల్లి మండలం)గా జీవో జారీ చేసిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కు ఆయన జగదీష్ అభిమానిగా శిరస్సు వంచి పాదాభివందనాలు చేస్తున్నట్లు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీలో కొనసాగిన జగదీశ్ ఉద్యమకాలం లో మల్లంపల్లి మండల ఏర్పాటు కోసం నిరంతరం పోరాటం చేసాడని అన్నారు. జగదీశ్ మరణం అనంతరం టి ఆర్ ఎస్ నాయకులు మల్లంపల్లి మండలాన్ని ఆయన పేరు మీద జే డి మల్లంపల్లి మండలం గా ప్రకటిస్తామని ఆయన దశదినకర్మ రోజున ప్రసంగాలకే పరిమితమై ప్రగల్బాలు పలికారని అన్నారు. ఎలక్షన్ల ప్రచారంలో మల్లంపల్లి కి వచ్చిన సందర్భంలో సీతక్క మాట్లాడుతూ. మల్లంపల్లి మండలాన్ని జెడి మల్లంపల్లి మండలం గా మండల ఏర్పాటు చేసి ఉద్యమకారుడికి గుర్తింపు దక్కేలా చేస్తామని అన్నారని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నేడు మంత్రి సీతక్క మాట నిలుపుకున్నారని అన్నారు. జగదీష్ దశదినకర్మ రోజున టిఆర్ఎస్ నాయకులు మాట్లాడిన విదంగా మల్లంపల్లి మండల కేంద్రం లో జగదీష్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రవీణ్ టి ఆర్ ఎస్ నాయకులను డిమాండ్ చేశారు.

# ధ్యానం మానసిక శాంతిని పెంపొందిస్తుంది

## ఏటూర్ నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్

ఏటూరునాగారం. జూన్ 1మేజర్ న్యూస్ సూర్య: ధ్యానం అనేది మానసిక శాంతిని, స్థిరతను మరియు అవగాహనను పెంచేందుకు ఉపయోగించే ఒక సాధన విధానం. దీనికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి – శారీరకంగా, మానసికంగా, భావోద్వేగపరంగా, ఆధ్యాత్మికంగా. ముఖ్యమైన ఉపయోగ పడుతుంది అన్ని ఏటూరు నాగారం ఏ ఎస్పి శివా ఉపాధ్యాయ ఐపీఎస్ అన్నారు.స్థానిక మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆదివారం యోగ గురువు ఎర్రం కానీ రాంబాబు ఆధ్వర్యంలో యోగ మహోత్సవాలు నిర్వహించారు. యోగ చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలను ఏ ఎస్పీ వివరించారు. మానసిక ప్రయోజనాలు:ఆందోళన తగ్గించటం – ధ్యానం





మనస్సు స్థిరపడేలా చేస్తుంది. దాంతో టెన్షన్, ఆందోళన తగ్గుతాయి.స్ట్రెస్ లెవెల్స్ తగ్గుతాయి – కార్టిసోల్ అనే స్ట్రెస్ హార్మోన్ ఉత్పత్తి తగ్గుతుంది.ఫోకస్ మరియు మేంరీ పెరుగుతాయి – ధ్యానం సాధన వల్ల ఏకాగ్రత మరియు జ్ఞాపకశక్తి మెరుగవుతుంది.ఇతరుల పట్ల దయాభావం పెరుగుతుంది ధ్యానాలు పరస్పర ప్రేమ, క్షమాభావాన్ని పెంచుతాయి.భావోద్వేగ ప్రయోజనాలు:మూడ్ మెరుగవుతుంది – ధ్యానం డిప్రెషన్ లక్షణాలను తగ్గించడంలో సహాయపడుతుంది.ఆత్మవిశ్వాసం పెరుగుతుంది – వ్యక్తిగత అవగాహన మెరుగు పడుతుంది. ఎమోషనల్ రెగ్యులేషన్ మెరుగవుతుంది ఆవేశాలను కంట్రోల్ చేయగలిగే సామర్థ్యం పెరుగుతుంది.బీపీ మరియు హార్ట్రేట్ తగ్గుతాయి సౌమ్యంగా శ్వాస తీసుకోవడం వల్ల హృదయ స్పందన తగ్గుతుంది.నిద్ర మెరుగవుతుంది – మైండ్ రిలాక్స్ అవ్వడం వల్ల సరిగ్గా నిద్రపడుతుంది. నొప్పులు, క్రానిక్ పెయిన్ తగ్గుతాయి – మైండ్బాడీ కనెక్షన్ ద్వారా దీర్ఘకాల నొప్పులు తగ్గించవచ్చు. ఆత్మచింతన పెరుగుతుంది – నేను ఎవరు? అనే ప్రశ్నకు లోతైన ఆలోచన చేస్తుంది.నిజమైన ఆనందాన్ని అనుభవించవచ్చు ధ్యానంతో మనస్సు వెలుపలి విషయాలకు ఆధారపడకుండా ప్రశాంతతను అనుభవిస్తుంది. అని తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐ అనుముల శ్రీనివాస్. ఎస్సై తాజుద్దీన్. సిఆర్పిఎఫ్ సిఐ రాంబాబు. ప్రొబిషన్ ఎస్సులు. సివిల్. సీఆర్ పి ఆఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# శ్రీ అంజన్న ఆశీస్సులతో ప్రజలు చల్లంగా ఉండాలి

## శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో 10 లక్షల సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జి ఎస్ ఆర్.

టేకుమట్ల జూన్ 01 మేజర్ న్యూస్ సూర్య : శ్రీ అభయాంజనేయ స్వామి ( అంజన్న) ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టశారులతో చల్లంగా ఉండాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆలయ ప్రాంగణంలో 10 లక్షల అంతర్గత సిసి రోడ్డును ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన హోమం కార్యక్రమంలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ అభయాంజనేయ స్వామి అత్యంత శక్తి గల మహిమానితుడని, ఆయన ఆశీస్సులతో అంకుషాపూర్ సోమనపల్లి గ్రామ ప్రజలు ఎల్లవేళలా చల్లగా ఉండాలని శ్రీ అభయాంజనేయ స్వామిని వేడుకుంటున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తోట గట్టయ్య, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల నాయకులు బొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు సంగీ రవి, సర్పంచుల పూర్వం మాజీ మండల అధ్యక్షులు గునిగంటి మహేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మాదం కొమురయ్య, అంకుషాపూర్ మాజీ ఎంపీటీసీ మంద చిన్న






రవి, అంకుషాపూర్ మాజీ సర్పంచ్ నందికొండ రమాదేవి రామ్ రెడ్డి, అభయాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పెంట రమేష్, కమిటీ సభ్యులు పెద్దోజు రమణాచారి, గ్రామ భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజారోగ్యమే అనుమండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యం

## ట్రస్ట్ చైర్మన్ అనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి



తొర్రూర్ జూన్ 1 మేజర్ న్యూస్ (సూర్య) : ప్రజారోగ్యమే హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఏకైక లక్ష్యమని, ట్రస్ట్ చైర్మన్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం తొర్రూరు పట్టణ కేంద్రంలోని, జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల నందు, ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని, నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఝాన్సీ రెడ్డి హాజరై, రిబ్బన్ కట్ చేసి, శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామీణ పేదలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్టు అండగా ఉంటుందని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డిలు అన్నారు. గ్రామీణ ప్రజల యొక్క ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని, హనుమండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమకొండలోని అజర సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. గత 30 ఏళ్లుగా పాలకుర్తి నియోజకవర్గం ప్రజల సేవలో హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంత పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని దృఢ సంకల్పంతో తొర్రూర్ లో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆసుపత్రిని నిర్మించామని అన్నారు. పేదల ఆరోగ్యమే లక్ష్యంగా చారిటబుల్ ట్రస్ట్ కృషి చేస్తుందని వివరించారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యల్లో భాగంగా సీజనల్ వ్యాధుల నివారణకు, కరోనా మహమ్మరిని కట్టడి చేసేందుకు, దీర్ఘకాలిక వ్యాధులను అంతమొందించేందుకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు అండగా నిలిచేందుకు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మేఘ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమంలో అగ్రభాగాన నిలిచేందుకు కృషి చేయడంతో పాటు పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే దృఢ సంకల్పంతో వైద్యులు, అజర ఆసుపత్రి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య పరీక్షలు





నిర్వహించామని తెలిపారు. వైద్య శిబిరంలో బిపి, షుగర్ లతోపాటు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించడంలో ఉచిత మెగా వైద్య శిబిరం దోహదపడిందని తెలిపారు. ఆరోగ్యవంతమైన నియోజకవర్గంగా పాలకుర్తిని తీర్చి దిద్దుతామని ప్రజలకు భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రజలు వైద్యుల సూచనలను పాటించి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేసేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. తొర్రూరు పట్టణంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణంతోపాటు పాలకుర్తిలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ద్వారా మంజూరు చేయించుకున్నామని తెలిపారు. ఉచిత మెగా వైద్య శిబిరానికి సహాయ సహకారాలు అందించిన అజారా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యంతో పాటు వైద్యులను అభినందించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ బి శివ సుబ్రహ్మణ్యం, డాక్టర్ బి సత్య కిరణ్, డాక్టర్ సమర్థ రెడ్డి, డాక్టర్ వీరయ్య, డాక్టర్ నీరజ, డాక్టర్ మమత, డాక్టర్ యాదగిరి రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, టౌన్ అధ్యక్షులు సోమ రాజశేఖర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గంజి విజయపాల్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి దేవేందర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, రాకేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్, మేకల కుమార్, నాయకులు, గద్దల పరుశురాం మహిళ నాయకురాలు, పింగిలి ఉష స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

## ఘనంగా గురువులకు సన్మానం


గణపురం రూరల్ జూన్ 01 మేజర్ న్యూస్ సూర్య: పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం గణపురం మండల కేంద్రంలోని నలంద ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. నలంద పాఠశాలలో 2004-05 పదవ తరగతి పూర్వ విద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు ఈ సందర్భంగా తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు 20 ఏళ్ల అనంతరం అపూర్వ కలయికలో ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమకు చిన్ననాటి నుండి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు తాళ్లపల్లి సదానంద గౌడ్ ఆవుల కిరణ్ పటేల్ యాకూబ్ పాషా, యాకయ్యలను, శాలువాలు పూలమాలలతో విద్యార్థి బృందం ఘనంగా సన్మానించారు.







# రేపటి నుండి రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు




మల్హార్, జూన్ 01 మేజర్ న్యూస్ సూర్య : భూభారతి ఆర్వోఆర్ 2025 చట్టంపై మల్హార్ రావు మండలంలోని ఆయా గ్రామాల్లో రేపటి నుండి జూన్ 20 వరకు రెవెన్యూ గ్రామాల్లో గ్రామ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మల్హార్ రావు మండల తహసీల్దార్ కె రవి కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 03 తాడిచెర్ల, 04 న మల్లారం, 05 చిన్నతూండ్ల, 06 న దుబ్బపేట, దబ్బగట్టు, 09 పెద్దతూండ్ల, 10న వల్లెంకుంట, 11 కొండంపేట, 12 ఎడ్లపల్లి, 13 రుద్రారం, 16 చిగురుపల్లి, దోమలమాదారం, 17 కాపురం, శాత్రాజ్ పల్లి 18 న అన్సాన్ పల్లి, 19 నాచారం,తాడ్వాయి, 20న మల్లంపల్లి, మోత్కుపల్లి, గాందర్ల, అంకన్ పల్లి, కొర్లకుంట గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల తహసీల్దార్ తెలిపారు. ఇట్టి సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకుని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలియజేశారు.



## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు సన్మానం**



చిట్యాల జూన్ 01 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని జూకల్ ఉన్నత పాఠశాలలో 2003 -04 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని కుటుంబ పరిస్థితులను ఒకరికొకరు తమ స్నేహితులతో పంచుకున్నారు. అనంతరం తమకు చిన్ననాటి నుండి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమాన్ని ఎస్ ప్రవీణ్ సిహెచ్ అశోక్ రెడ్డి జి తిరుపతి సిహెచ్ పావనికే కవిత పి విజయ ల ఆధ్వర్యంలో నిర్వహించారు.



# తెలంగాణ కోసం కొట్లాడిన కేసీఆర్



**కేసీఆర్, తెలంగాణ రాష్ట్ర ప్రజల ఉద్యమ ఫలితమే స్వరాష్ట్రం**

**తెలంగాణ ద్రోహం చేసింది, దగా చేసింది కాంగ్రెస్ పార్టీ**

**బిజేపి పార్టీ తెలంగాణ కు తీరని అన్యాయం చేసింది**

మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ, జూన్ 01, మేజర్ న్యూస్, తెలంగాణ కోసం కొట్లాడినోడు కేసీఆర్ అని, కేసీఆర్, తెలంగాణ రాష్ట్ర ప్రజల ఉద్యమ ఫలితమే స్వరాష్ట్రమని మాజీ ప్రభుత్వ చీఫ్ , బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఏర్పడిన పార్టీ నాటి టిఆర్ఎస్ నేటి బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. కేసీఆర్ ది తెలంగాణ ప్రజలది పేగుబంధం విడదీయలేని అనుబంధమన్నారు. సకల జనులను ఏకం చేసి గమ్యాన్ని ముద్దాడిన మ హానాయకుడి కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ కు ద్రోహం చేసింది దగా చేసింది కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ హామిలు అన్ని అమలు చేసే వరకు పోరాడుతామని తెలిపారు. కాంగ్రెస్ హయంలో అన్ని వర్గాలకు అన్యాయం



జరుగుతుందని చెప్పారు. ప్రజలందరు ఇప్పుడు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. బిజేపి పార్టీ తెలంగాణ కు తీరని అన్యాయం చేసిందన్నారు. సమావేశంలో మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బరువెక్కిన గుండెతో అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**తన ప్రాణ స్నేహితుడు దేశినేని హనుమంతరావు భౌతిక కాయానికి పూలామాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే**

**అంతిమయాత్రలో పాల్గొని పాడె మోసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**అంతిమయాత్ర మొదలు అంత్యక్రియల పూర్తి వరకు అక్కడే ఉన్న ఎమ్మెల్యే, ఎంపీ**

**తన ప్రాణ స్నేహితుడి అంతిమయాత్రలో కంటతడి పెట్టుకున్న ఎమ్మెల్యే**

**హనుమంతరావు అంతిమయాత్రలో భావోద్వేగానికి లోనైన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య**



హనుమకొండ, జూన్ 01, మేజర్ న్యూస్ సూర్య: సీనియర్ నాయకులు దేశినేని హనుమంతరావు భౌతిక కాయానికి వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య - డాక్టర్ నజీర్, మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్



శాసనసభ్యులు కడియం శ్రీహరి లు పూలమాల వేసి నివాళులు అర్పించారు. తన ప్రాణ స్నేహితుడి అంతిమయాత్రలో పాల్గొని పాడె మోశారు. బరువెక్కిన హృదయంతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి హనుమంతరావుకు చివరి వీడ్కోలు పలికారు. తనకు అత్యంత సన్నిహితుడైన హనుమంతరావు ను కోల్పోవడం బాధాకరమని అన్నారు. నిత్యం నా శ్రేయస్సు కోసం ఆలోచించే సన్నిహితుని మరణం నాకు వ్యక్తిగతంగా తీరనిలోటని అన్నారు. అనంతరం హనుమంతరావు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు. హనుమంతరావు అంతిమయాత్రలో పాల్గొన్న ఎంపీ భావోద్వేగానికి లోనయ్యారు. అత్యంత ఆప్తులైన హనుమంతరావు మరణం తమ కుటుంబానికి తీరానికి లోటన్నారు. హనుమంతరావు అంతిమయాత్రలో ఎంపీ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సర్దుబాటుప్రాథమిక పాఠశాలలకు గొడ్డలి పెట్టు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ఎడ్యుకేషన్ విడుదల చేసిన ఉత్తర్వులనువిరమించుకోవాలి...

### డి టి ఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు రాజు,సుధాకర్



నెల్లికుదురు జూన్ 1 మేజర్ న్యూస్(సూర్య) ఉపాధ్యాయ సర్దుబాటు ప్రాథమిక పాఠశాలపై గొడ్డలిపెట్టుగా మారిందని డి టి ఎఫ్ మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మండల రాజు, మంచాల సుధాకర్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలో డిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ విడుదల చేసిన ఉత్తర్వులను వెంటనే విరమించుకోవాలని మండల అధ్యక్ష, కార్యదర్శులుప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు చెపుతూనేమరోవైపు పాఠశాలల్లోని ఉపాధ్యాయుల సంఖ్యకుదింపుకు ఉత్తర్వులు జారీ చేయడం ప్రభుత్వ గంగ వైఖరికి ఉదాహరణ అన్నారు.నిజానికి ఉపాధ్యాయులను వేసవి సెలవులలో కూడాబడిబాటపేరుతో అనేక కార్యక్రమాలుచేపడుతూనే,మరోవైపు పిల్లలు తక్కువ ఉన్నారనిఉపాధ్యాయులను వేరే పాఠశాలలకు సర్దుబాటు చేయడంతో ప్రాథమిక పాఠశాలలపై తీవ్ర ప్రభావం పడుతుందనిఅన్నారు. ఉపాధ్యాయ సంఘాలు,విద్యావేత్తలు,మేధావులు ఒక తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ,అందుకు భిన్నంగా విద్యార్థుల సంఖ్యఆధారంగా ఉపాధ్యాయులను నియమించడం ఏమాత్రం సరికాదని అన్నారు. ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు18 సబ్జెక్టులు 60 మందివిద్యార్థులుఅంటే ఇద్దరుఉపాధ్యాయులు ఎలా విద్య బోధన చేయగలరనిప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనేజారీ చేసిన ఉత్తర్వులను విరమించుకోవాలనిడిమాండ్ చేస్తూ, విద్యారంగానికిబడ్జెట్ పెంచిఅవసరమైన మేరకు ఉపాధ్యాయులనునియమించే మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ మండల శాఖ తదితరులు పాల్గొన్నారు

## బిసి బిడ్డకు బహిరంగ క్షమాపణ చెప్పాలి యాదవ సంఘం డిమాండ్



డోర్నకల్ జూన్ 01: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ మండల కేంద్రంలో శుక్రవారం ఇందిరమ్మఇళ్ల,కళ్యాణ లక్ష్మి,షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉయ్యాలవాడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామారావుపై అగ్రవర్ణ యువకుడి మాటల అవమానాన్ని వ్యక్తిగత దాడికి యత్నించడాన్ని ముల్కలపల్లి గ్రామ యాదవ సంఘం సభ్యులు తీవ్రంగా ఖండించారు.బిసి లపై అగ్రవర్ణాల నాయకుల పెత్తనం నశించాలని
వెంటనే రామారావుకి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.లేని యెడల యాదవుల అగ్రహానికి గురి కాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల నాయకులు, ముల్కలపల్లి సోసైటి నాయకులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం..



పాలకుర్తి జూన్ 01 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1997-98 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. చదువు చెప్పిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. చదువుకు ప్రత్యేక స్థానం ఉందని, తమ పిల్లల ఉన్నత విద్యకు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి వివిధ రంగాల్లో స్థిరపడడం అభినందనీయమన్నారు. పాఠశాల స్థాయిలో మధురస్మృతులను పూర్వ విద్యార్థులు గుర్తు చేసుకున్నారు. పూర్వ ఉపాధ్యాయులు ఎం సోమయ్య , సోమేశ్వరరావు, మహేందర్ రెడ్డి, శేషయ్య, బాల మల్లు, యాదగిరి, ఎన్ యాకయ్య, సత్యనారాయణ, పూర్వ విద్యార్థులు సలేంద్ర సోమన్న యాదవ్, చిట్యాల మధు, గజ్జి హేమంత్, ముత్తోజు రాజు, కమ్మగాని మధు, అవిరినేని పోతన రావు, అక్కినపల్లి శ్రీధర్, బషీర్, మల్లేష్,లలిత,సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బ్రహ్మశ్రీ విష్ణు నారాయణ పొట్టి జన్మదిన వేడుకలు...






### హాజరైన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్,మాజీ ఎంపీపీ ఓలం చంద్రమోహన్,బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్... రమేష్, భరత్ రూపొందించిన ఆడియో, వీడియో ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే...

కేసముద్రం, జూన్ 1:కేసముద్రం మున్సిపాలిటి పరిధిలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రధాన తంత్రివర్యులు బ్రహ్మశ్రీ విష్ణు నారాయణ పొట్టి జన్మదిన వేడుకలు ఆదివారం కేసముద్రం మున్సిపల్ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, మాజీ ఎంపీపీ ఓలం చంద్రమోహన్, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్ హాజరై బ్రహ్మశ్రీ విష్ణు నారాయణ పొట్టి చేతుల మీదుగా బర్త్ డే కేక్ చేయించడంతో పాటు ఆయనను శాలువా, గజమాలతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు సుఖ సంతోషాల తో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అదేవిధంగా బ్రహ్మశ్రీ విష్ణు నారాయణ్ పొట్టి పేరున కళ రమేష్ భరత్ రూపొందించిన ఆడియో వీడియోను కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్, బీఆర్ఎస్ పార్టీ కేసముద్రం టౌన్ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్ , అయ్యప్ప స్వామి భక్తులు, గురుస్వాములు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# మైనర్ లకు మద్యం విక్రయాలు చేస్తున్న కనక దుర్గ వైన్స్...?






**-వైన్ షాప్ లోనే మద్యం సిట్టింగ్ లు.**

**-అంతా మా ఇష్టం...!**

**-చూసి చూడనట్లు అధికారులు.**

బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య, జూన్ 1. బయ్యారం మండలంలో మూడు వైన్ షాపులు సిండికేట్ గా ఏర్పడి నిబంధనలకు తూట్లు పొడుస్తూ గత కొన్ని రోజులుగా గడువు దాటిన బీర్ సీసాల పై ఎక్స్ పైరీ డేట్ అయిపోయినా మద్యం విక్రయాలకు పాల్పడుతూ,మద్యం ప్రియుల ప్రాణాల మీదకు తెస్తున్నట్లు పలువురు మద్యం వినియోగదరుల నుంచి ఆరోపణలు ఉన్నాయి. ఇవే కాకుండా 18 సంవత్సరంలు నిండని మైనర్ లకు మద్యం అమ్మకూడదని , ప్రభుత్వ, అప్కారి శాఖ నిబంధనలు ఉన్నా అవేమి పట్టింపు లేకుండా,మండలంలో కనకదుర్గ వైన్ షాప్ లో మైనర్ బాలుడు తన స్నేహితులతో మద్యం సేవిస్తూ ఉన్నారు.దీనితో మండలంలో సిండికేట్ వైన్ షాపులలో ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టింపు లేక పోవడంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి సిండికేట్ వైన్ షాపులలో నిరంతరం నిఘా పెట్టిన మైనర్ లకు మద్యం అమ్మే వైన్ షాపులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే భూభారతి



**- ఈ నెల 3 నుంచి గ్రామాల్లో అవగాహన సదస్సులు**

**- రైతులు సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల చేసుకోవాలి**

**- తొర్రూర్ ఆర్డీవో గణేష్ బాబు**

మరిపెడ,జూన్ 01,మేజర్ న్యూస్(సూర్య):ఏళ్ల తరబడి నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని రూపొందించిందని,దీని ద్వారా గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని తొర్రురు ఆర్డీవో గణేష్ బాబు అన్నారు.ఆదివారం మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన డివిజన్ స్థాయి రెవెన్యూ సిబ్బంది అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు.ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బందికి అవగాహన సదస్సుల గురించి వివరించారు.ఈ నెల 3వ తేదీ నుంచి గ్రామాల్లో రెవెన్యూ అవగాహన సదస్సులు నిర్వహించటం జరుగుతుందని,రైతులు భూ సమస్యలు ఏమైనా ఉంటే సదస్సులు సంబంధిత ఫారం నింపి అధికారులకు అందజేయాలని సూచించారు.సంబంధిత అధికారులు సదరు సమస్యను స్థాయిని బట్టి పరిశీలించి విచారణ జరిపి పరిష్కరిస్తారన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆయా గ్రామ పంచాయతుల్లో నిర్వహించే ఈ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ నెల 3వ తేదీన పురుషోత్తమయగూడెం, బురహాన్ పురం,4వ తేదీన గుండెపుడి,ఉమ్మడి గాలివారిగూడెం జీపీ,5న ఉమ్మడి నీలికుర్తి,ఉమ్మడి ఆనెపురం జీపీలు,6న రాంపురం,ఉమ్మడి ఉల్లేపల్లి జీపీలు,9న ఉమ్మడి తాళ్లఊకల్,బీచ్ రాజ్ పల్లి, ఎల్లారిగూడెం జీపీలు,10 ఉమ్మడి తానంచర్ల,ఉమ్మడి తండ ధర్మారం,బాల్ని ధర్మారం,లచ్చ తండా జీపీలు,11న ఉమ్మడి వీరారం,ఎడ్జెర్ల,గుర్రప్ప తండా,12న ఉమ్మడి ఎల్లంపేట,గిరిపురం, యలమంచిలి తండా,13న చిల్లంచర్ల,బుర్కితండా, అబ్బాయిపాలెం,దరావత్ తండా,16తేదీన మరిపెడ మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మరిపెడ తహసీల్దార్ కృష్ణ వేణి, చిన్నగూడురు తహసీల్దార్ మహబూబ్ అలీ, నర్సింహులపేట తహసీల్దార్ రమేష్ బాబు,ఆర్ఐ శరత్ కుమార్,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆపదవస్తే తోడుగా మేమున్నాము మిత్రమా.....



**మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన చిన్ననాటి మిత్రులు......**

నెల్లికుదురు జూన్ 1 మేజర్ న్యూస్(సూర్య) ఈ రోజుల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాలని, పార్టీలని సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్న రోజులు ఇవి కానీ వీటికి విరుద్ధంగా వారు చదువుకున్న స్కూల్లో ఏ మిత్రుడు కైనా ఆపద వస్తే ఆ మిత్రుడికి చేదోడు వాదోడుగా ఉంటూ నీకు మేమున్న మిత్రమాఅంటూ ముందుకు వస్తున్నారు. ఆదివారంమండలంలోని మునిగలవీడు గ్రామానికి చెందిన చిన్ననాటి మిత్రులు ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు మిత్రుడు అయిన ఇసంపెల్లి యాకన్నా ఇటీవల కాలంలో అనారోగ్యం తో చనిపోగా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న 2009 -2010 ఎస్ఎస్సి బ్యాచ్ తోటి మిత్రులుతో కలిసి 40,000 ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికిఅందించారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో మా తరగతిమిత్రులకు ఎన్నో ఆపదలు వచ్చిన ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేశామని అదేవిధంగా మునుముందు కూడా మిత్రులకు వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసనిచ్చారు. ఈ కార్యక్రమంలో 2009.-2010 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్...



కేసముద్రం, జూన్ 1:కేసముద్రం మున్సిపాలిటి పరిధిలోని కిష్టాపురం కాలనీకి చెందిన గొల్లమందల జ్యోతి, విజయ్ దంపతుల కుమార్తెలు కవలలైన మనస్విని,మనస్విత ల నూతన వస్త్ర, ఫల పుష్పాలంకరణ,చిన్నారి ధరన్ తేజ్ పంచ కట్టు వేడుకలకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించి,నూతన పట్టు వస్త్రాలు బహూకరించి,చిన్నారులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని,ఆ దేవుడి ఆశీస్సులు వారికి మెండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో బెల్లంపల్లి లక్ష్మణ్, జల్లంపల్లి శ్రీనివాస్, గుండె యాకన్న, జల్లంపల్లి శ్రీను,కొండేటి కళాధర్, తేళ్ళకాంత, కొంగరి కరుణ,పందుల ఎల్లమ్మ, వల్లందాస్ సంధ్య, కొండేటి ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

## "ఉత్తమ కవిత" అవార్డు పొందిన పరమేశ్వర్



పెద్దవంగర జూన్ 1 (సూర్య న్యూస్)హైదరాబాదులో మెగా హెల్పింగ్ ఫౌండేషన్ నిర్వహించిన త్యాగరాయ గానసభలో గురు శిరోమణి నాట్య మయూరి, కళా రత్న సేవ, ప్రతిభ అవార్డ్స్ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం వడ్డేకొత్తపల్లి గ్రామంలో విధులు నిర్వహిస్తున్న కవి బిర్రు పరమేశ్వర్ పంచాయతీ కార్యదర్శి రాసిన "లక్ష్యాన్ని వదలకు" అనే కవితకు "ఉత్తమ కవిత రచయిత"అవార్డు వరించింది. ఈ అవార్డును శనివారం ప్రముఖ సినీ నటుడు పృథ్వి రాజ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ మాట్లాడుతూ ఉత్తమ కవిత అవార్డు రావడం ఎంతో గర్వకారణమని, ఈ అవార్డు నా గ్రామ ప్రజలకు అంకితం అని అన్నారు. పంచాయతీ కార్యదర్శి పరమేశ్వర కు ఉత్తమ అవార్డు రావడం అటు పుట్టిన ఊరులో ఇటు విధులు నిర్వహిస్తున్న గ్రామంలో ప్రజలందరూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన తోటకూరి శ్రీనివాస్



పెద్దవంగర, జూన్ 1, (సూర్య న్యూస్) మండలంలోని అవుతాపురం గ్రామంలో కత్తుల కొమురమ్మ (80)మరణించగా, ఆమె పార్థివదేహానికి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తోటకూరి శ్రీనివాస్ పూలమాలవేసి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపి మనోధైర్యాన్ని ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ కొమురమ్మ కుటుంబ సభ్యులకు ఎప్పటికీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దల స్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మరబోయిన రవి, బెల్లంకొండ సాగర్,మధు, గోపాల్,సంపత్,సందీప్, హరీష్, శివ,సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోమాచారి తదితరులు ఉన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక టీచర్ ఉండాలి

### - పీఆర్టీయూ డిమాండ్





మరిపెడ,జూన్ 01,మేజర్ న్యూస్(సూర్య):ప్రాథమిక పాఠశాలలో 30 మంది విద్యార్థులకు కనీసం ముగ్గురు టీచర్,విద్యార్థుల సంఖ్య 30 కంటే పెరిగితే ప్రతి ప్రీ ప్రైమరీ తరగతిని పరిగణనలోకి తీసుకొని తరగతికి కనీసం ఒక ఉపాధ్యాయుడి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పిఆర్టీయూ మరిపెడ మండల శాఖ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి,లింగాల మహేష్ గౌడ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ప్రస్తుత యూడైస్ సంఖ్య ఆధారంగా జూన్ 13 వ తేదీ లోపు ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని ప్రభుత్వం విడుదల ఉత్తర్వులు విద్యా వ్యవస్థను అయోమయానికి గురి చేస్తున్నాయని తెలిపారు.బడిబాట కార్యక్రమం పూర్తయ్యేసరికి ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని అన్నారు.బడిబాట కార్యక్రమం పూర్తయిన తర్వాత మాత్రమే ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని కోరారు.ప్రాథమిక పాఠశాలల్లో 60 మందికి ఇద్దరే టీచర్లు 90 మందికి మందికి ముగ్గురు టీచర్లు అని ఉత్తర్వులు ఇవ్వడం సరికాదన్నారు.ప్రాథమిక పాఠశాలల్లో ఖచ్చితంగా ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుని చొప్పున ఐదు తరగతులకు ఐదుగురు ఉపాధ్యాయులు, పూర్వ ప్రాథమిక తరగతి ఉంటే అదనంగా మరో ఉపాధ్యాయుడు ఉన్నప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు.క్షేత్రస్థాయిలో వ్యవస్థను పరిశీలించకుండా పాఠశాలలు తెరిచే ముందే సర్దుబాటు ఉత్తర్వులు ఇవ్వడం విద్యా వ్యవస్థలో గందరగోళంలో నెట్టి వేయడమే అన్నారు. ఉపాధ్యాయులు అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు గ్రామాల్లో పర్యటించి పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచుకునేందుకు తీవ్రంగా కృషి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన షెడ్యూల్ తో సంబంధం లేకుండా వేసవి సెలవుల్లో ప్రతి ఇల్లు తిరిగి విద్యార్థుల సంఖ్య పెంచే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు.వందల పాఠశాలల్లో వేసవి శిబిరాలు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల ప్రచారం చేస్తున్నారని తెలిపారు.ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం సరికాదన్నారు.విద్యార్థులు లేనిచోట పని చేస్తున్న ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం సరైనదేనని,ఈ సర్దుబాటు బడిబాట పూర్తయ్యాక విద్యార్థుల సంఖ్యను ప్రామాణికంగా తీసుకొని సర్దుబాటు చేయాలని కోరారు.విద్యార్థులు విద్యా ప్రమాణాలతో ఉన్నతంగా ఎదిగి,అన్ని సామర్థ్యాలను సాధించడానికి ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉండకూడదని పేర్కొన్నారు.మౌలిక వసతులు బాగా ఉండాలని చెప్పారు.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో 60 మంది పిల్లలు ఉంటే కేవలం ఇద్దరు, 90 మంది వరకు ముగ్గురు టీచర్లు అని పేర్కొనడం దురదృష్టకరం అన్నారు.ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉన్నప్పుడే నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు. విద్యార్థుల సంఖ్య 30 మంది ఉంటే కనీసం ముగ్గురు ఉపాధ్యాయులు,సంఖ్య 30 మందికి పైబడి ఉంటే తరగతికి ఒక ఉపాధ్యాయుడు కచ్చితంగా ఉండాలని తెలిపారు.





**రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సిద్ధమైన మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయం... మహబూబాబాద్ జూన్ 01 మేజర్ న్యూస్ (సూర్య)**

# రాజ్యాంగ పరిరక్షణ వేదిక (ముస్లింల) మరిపెడ కమిటీ ఎన్నిక



### - మండల అధ్యక్షుడు గా మహమ్మద్ అఫ్సర్(ఫ్రూట్స్) ఏకగ్రీవం

మరిపెడ,జూన్ 01,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో హౌసింగ్ బోర్డ్ సీతారాంపురం రెహమానియ మస్జిద్ ఆవరణ లో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ సయ్యద్ సాదిక్ అలి,హాజీ జహంగీర్ ఆధ్వర్యంలో ఆ వేదిక మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కమిటీ శనివారం ఎన్నుకోవడం జరిగింది.గౌరవ అధ్యక్షులు సయ్యద్ సర్వర్,మహమ్మద్ ఫైజ్ ఖాన్ సమక్షంలో మండల అధ్యక్షుడు గా అఫ్సర్(ఫ్రూట్స్) ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మహమ్మద్ అఫ్సర్ (ఫ్రూట్స్)మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో ముస్లిం మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయని మా హక్కులను కాలరాస్తున్నారని అందుకు రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఫౌండర్ జాతీయ అధ్యక్షుడు సయ్యద్ సాధిక్ అలీ ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో మండలాల్లో కమిటీలు ఏర్పాటు చేస్తున్నారన్నారు.మరిపెడకు వేదిక ప్రతినిధిగా తనని నియమించిన సయ్యద్ సాదిక్ అలీ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఉపాధ్యక్షులుగా పఠాన్ మక్బుల్ ఖాన్,కార్యదర్శిగా మహమ్మద్ భాషిత్ ఖాన్, సహాయ కార్యదర్శిగా షేక్ యాకుబ్ పాషా, కోశాధికారిగా షేక్ మున్ని, కార్యవర్గ సభ్యులుగా షేక్ అక్బర్,షాబుద్దీన్,శంషుద్దీన్ జాకీర్ హుస్సేన్,మహమ్మద్ అహ్మద్,షేక్ హుస్సేన్, మైనార్టీ కాలనీ అక్బర్,పెంట్ సాబ్,ఖాజా,యాకుబ్ పాషా తదితరులను ఎన్నుకున్నారు.అనంతరం రాజ్యాంగ పరిరక్షణ వేదిక మండల నూతన కమిటీ ను శాలువాలతో సత్కరించారు.

# జి.వై.గిరి సాహిత్యం నేటికి ప్రజల హృదయాల్లో నిలిచిపోయింది



**జనగామ టౌన్. జూన్ 01. (సూర్య):**-ప్రజా సమస్యలపై జి.వై.గిరి సృజించిన నాటి సాహిత్యం నేటికి ప్రజల హృదయాల్లో నిలిచిపోయిందని పలువురు ప్రముఖ కవులు,కళాకారులు అన్నారు.కవులు కళాకారుల ఐక్యవేదిక ఆద్వర్యంలో జి.వై.గిరి పౌండేషన్ నిర్వహణలోఆదివారం జిల్లా సిపిఐ కార్యాలయం అభ్యుదయ ప్రజాకవి జి.వై.గిరి 21వ వర్ధంతి సందర్భంగా అభ్యుదయ, సామాజిక చైతన్య పాటల పోటీలు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి అయిలా సోమనర్సింహచారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఐదు దశాబ్దాల క్రితం రాసిన జి.వై.గిరి రాసిన మారాలి మన సమాజం, ఓ వయసుపోరగా, రాబోయే రోజుల్లో అనే పాటలు నేటి పరిస్థితులకు దర్పణం పడుతుందని, ఈ సాహిత్యం గిరి దార్శనికతకు నిదర్శనమని అన్నారు. గిరి ఆశయాలను ముందుకు తీసుకుని పోవాలని కోరారు. ఈ నేపథ్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పాటల పోటీల్లో మచ్చ రేష్మా,ప్రథమ, గుండె కనకయ్య ద్వితీయ,బి.శివుడు తృతీయ బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు కళాకారులు కొలిపాక బాలయ్య, కడకంచి పాపయ్య, సాంబరాజు యాదగిరి,రేలా విజయ్, పానుగంటి రామమూర్తి,లగిశెట్టి ప్రభాకర్, పెట్లోజు సోమేశ్వరాచారి, నక్క సురేష్, చిలుమోజు సాయికిరణ్,గడ్డం మనోజ్ కుమార్, రంగరాజు ప్రసాద్,మసురం రాజేంద్ర ప్రసాద్,సిపిఐ నాయకులు ఆదిసాయన్న, సోప్పరి సోమయ్య, అయులయ్య, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువు కట్ట మరమ్మతు పనులు ప్రారంభం



మరిపెడ,జూన్ 01,మేజర్ న్యూస్(సూర్య):చెరువు కట్ట మరమ్మతు పనులను మరిపెడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు చెరువు కట్ట మరమ్మతు పనులను సుమారు 32 లక్షలతో ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గండి వీరభద్రం,ధర్మసోత్ రామకృష్ణ,బానోతు కిషన్ సింగ్,గుగులోతు బొజ్యా,కైలాసం,వెంకటేష్, మోహన్,శ్రీను,కమల, వెంకన్న,తండావాసులు తదితరులు ఉన్నారు

## ప్రపంచ మానవ హక్కుల సంఘం రాష్ట్ర కమిటీలో మండల వాసికి చోటు



భీమదేవరపల్లి, జూన్ 01(మేజర్ న్యూస్ సూర్య):ప్రపంచ మానవ హక్కుల సంఘం రాష్ట్ర కమిటీలో మండల వాసికి చోటు లభించింది. ఆ సంఘం యువజన విభాగం రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ గా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన వర్కింగ్ జర్నలిస్ట్ అప్పని సిద్దేశ్వర్ ను నియమిస్తూ వరల్డ్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ చైర్మన్ ఎం.డి సుబ్బారెడ్డి ఆదివారం ప్రకటన విడుదల చేశారు. ఈ మేరకు మండలంలోని నాయకులు, అధికారులు, జర్నలిస్టులు అప్పని సిద్దేశ్వర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## గుండెపోటుతో ఏఎస్ఐ కృష్ణమూర్తి మృతి..



కేసముద్రం, జూన్ 1: మహబూబాబాద్ జిల్లా కేసముద్రం పోలీస్ స్టేషన్లో ఏఎస్సైగా విధులు నిర్వహిస్తున్న కె. కృష్ణమూర్తి ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. విధినిర్వహాలో ఉన్న కృష్ణమూర్తి గుండెపోటుతో హఠాత్తుగా కుప్పకూలిపోగా సహోద్యోగులు ఆయనకు సీపీఆర్ చేసి 108 వాహనంలో మహబూబాబాద్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలిస్తుండగా మృతి చెందాడు.తోటి సిబ్బందితో పాటు ప్రజలతో స్నేహ పూర్వకంగా కలిసిమెలిసి ఉండే ఏఎస్ఐ కృష్ణమూర్తి అకాల మృతి పట్ల జిల్లా పోలీసులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## జూన్ 3 నుంచి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు.

**-బయ్యారం తహశీల్దార్ సిహెచ్.నాగరాజు.**



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జూన్ 1.మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్టు తహసీల్దార్ సిహెచ్.నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు.భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. గ్రామాల ప్రజలు ఏవైనా భూ సమస్యలు ఉన్నట్లయితే రెవెన్యూ అధికారులకు అర్జీలను అందించి సమస్యను పరిష్కరించుకోవాలని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ముస్తఫా నగర్ ఆధ్వర్యంలో వనభోజనాల కార్యక్రమం.



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య జూన్ 1.బయ్యారం మండలం కేంద్రంలోని ముస్తఫా నగర్ వాసులు వనభోజనాల కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక బయ్యారంలోని దామర చెరువు దగ్గర ఉన్నటువంటి గాజులబోడు ఆవరణలోకి వన భోజనానికి వెళ్లారు. ఈ సందర్భంగా ముస్తఫా నగర్ పెద్దలు మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ముస్తఫా నగర్ తో పాటు బయ్యారం మండల ప్రజలంతా సంతోషంగా ఉండాలని కోరారు... ఈ కార్యక్రమంలో ముస్తఫా నగర్ పెద్దలు, మహిళలు, యూత్ మరియు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని డీజే డాన్స్ లతో ఆటపాటలతో ఎంజాయ్ చేశారు...

## నేడు పాలకుర్తి కి మంత్రి

## పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాక

పాలకుర్తి జూన్ 01 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలో రాజీవ్ చౌరస్తా లో గల తెలంగాణ తల్లి విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరుకానున్నారు. అనంతరం నియోజవర్గ అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొననున్నారు.

# కేటీఆర్ తో కేసముద్రం వాసి గునిగంటి ఉదయ్..



కేసముద్రం, మే 31:బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,తెలంగాణ మాజీ ఐటీ పరిశ్రమల మంత్రి కేటీఆర్ మే 30న యుకె లోని కోవెంట్రీలోని వార్విక్‌లో

పి.డి.ఎస్.ఎల్ (ప్రాగ్మాటిక్ డిజైన్ సొల్యూషన్ లిమిటెడ్) యొక్క కొత్త సౌకర్యాన్ని ప్రారంభించారు.మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీకీ చెందిన ఎలక్ట్రికల్ షాప్ కు చెందిన ప్రముఖ వ్యాపారి గునిగంటి అశోక్ కుమారుడు గునిగంటి ఉదయ్ కిరణ్ ఇటీవల పై చదువుల నిమిత్తం ఎమ్మెస్ చేసేందుకు యూకే వెళ్లి కవంట్రీ యూనివర్సిటీలో చదువుతు న్నాడు. ప్రాగ్మాటిక్ డిజైన్ సొల్యూషన్స్ లిమిటెడ్ (పిడిఎస్ ఎల్) అనేది యూకే ఆధారిత ఇంజనీరింగ్ సేవల సంస్థ, ఇది మెక్‌లారెన్,ఆస్టన్ మార్టిన్, జాగ్వార్ ల్యాండ్ రోవర్ వంటి ప్రముఖ ఆటోమోటివ్ కంపెనీలకు మద్దతు ఇస్తుంది. పిడిఎస్-ఎల్ డైరెక్టర్ క్రాంతి పుప్పాల వర్కింగ్ ప్రెసిడెంట్‌ను తమ సౌకర్యాన్ని ప్రారంభించ డానికి ఆహ్వానం పంపారు.ఈనేపథ్యంలో ఆ కార్యక్రమంలో విద్యార్థిగా పాల్గొన్న గునిగంటి ఉదయ్ కుమార్ కేటీఆర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కేటీఆర్ ఉదయ్ తో మాట్లాడుతూ ఇక్కడి యూనివర్సిటీలో బాగా చదివి ఇక్కడ నేర్చుకున్న విజ్ఞానాన్ని తెలంగాణకు వచ్చి అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని సూచించినట్లు ఉదయ్ తెలిపారు.కేటీఆర్ ను కలవడం పట్ల ఉదయ్ కిరణ్ సంతోషం వ్యక్తం చేశారు.

# పాత క్యాడరా... కొత్త లీడరా..?



### భీమదేవరపల్లి లీడర్ ఎవరో..?!

### కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవిపై

### ఆశావాహుల ఎదురుచూపు

భీమదేవరపల్లి, జూన్ 01(మేజర్ న్యూస్ సూర్య):కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి పై ఆశావాహుల సంఖ్య పెరిగింది. కాబోయే మండల ప్రెసిడెంట్ ఎవరనే విషయంపై మండల వ్యాప్తంగా చర్చ కొనసాగుతోంది. భీమదేవరపల్లి మండలంలో కాంగ్రెస్ బలంగా ఉండడంతో పార్టీ సారథి కోసం పోటీపై చర్చ మొదలైంది. బి ఆర్ ఎస్ కు గట్టి పోటీనిస్తూ సత్తా చాటుతున్న హస్తం పార్టీకి ప్రస్తుతం మండల అధ్యక్ష పదవి కోసం పాత, కొత్త లీడర్లు ఎదురుచూస్తున్నారు.ఇప్పటికే మండల అధ్యక్ష పదవికి పోటీపడేవారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ మేరకు ఎవరిని మండల అధ్యక్ష పదవి వరిస్తుందో అనే దానిపై కాంగ్రెస్ కార్యకర్తల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. రానున్న పంచాయితీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని గ్రామ కమిటీలను త్వరగా పూర్తి చేసేందుకు స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ చర్యలు చేపట్టారు. గ్రామ కమిటీలు పూర్తయిన తర్వాత మండల అధ్యక్షుడుని నియమించనున్నారు. ఈ క్రమంలో చాలామంది పేర్లు వినిపిస్తున్నప్పటికీ అర్థ, అంగ బలం, కార్యకర్తల అభిమానం ఉన్న నాయకుడినే అధ్యక్ష పదవి వరించనుందా..? లేదా ఎవరైనా సీనియర్ కాంగ్రెస్ నాయకుడిని అధ్యక్షులుగా కొనసాగిస్తారా అని చర్చ కాంగ్రెస్ కార్యకర్తల మధ్య కొనసాగుతోంది.

**మండల కాంగ్రెస్ లో రెండు వర్గాలు..**

భీమదేవరపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీలో ప్రధానంగా రెండు వర్గాలు ఉన్నాయి. స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ వర్గం ఒకటైతే, మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి వర్గం మరొకటి. అసెంబ్లీ ఎన్నికల నుంచి అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి పార్టీకి దూరంగా ఉంటూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ కార్యకర్తల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్ పార్టీలోని రెండు వర్గాల్లో గత కొంతకాలంగా దూరం పెరుగుతూ వస్తోంది.మండల కాంగ్రెస్ నాయకుల మధ్య ఉన్న విభేదాలతో పార్టీ ప్రతిష్ట మసకబారుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. మండల అధ్యక్ష పదవిని దాదాపు కొత్త వారికే ఇవ్వనున్నట్లు సమాచారం మేరకు తెలుస్తోంది. మరి ఏ వర్గానికి మండల అధ్యక్షుడి పదవి దక్కుతుందో వేచి చూడాల్సి ఉంది.

**పూర్తికావచ్చిన గ్రామ కమిటీలు..**

ఇటీవల కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని కమిటీలను రద్దు చేశారు. గ్రామ అధ్యక్షులు, మహిళా తదితర అనుబంధ కమిటీలకు నూతన కార్యవర్గాలను ఎంపిక చేస్తున్నారు. దాదాపు కమిటీల నిర్మాణం పూర్తి కావచ్చింది. కాంగ్రెస్ బలోపేతం కోసం కృషి చేస్తున్న వారికే పదవులు దక్కుతాయని మంత్రి చెప్పారు. ఈ ఏడాది పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మండల అధ్యక్షుడి ఎన్నిక కీలక అంశంగా మారింది. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులు ఉన్నవారికి ఈ పదవి దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది. పదవి దక్కకపోతే ఆశావాహ నాయకులు ఏ నిర్ణయం తీసుకోనున్నారు. మరి ఈ పరిణామం క్యాడర్ పై దుష్ప్రభావం చూపకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.పార్టీ కోసం కష్టపడిన వారికి, అందరిని సమన్వయం చేసుకుంటూ పనిచేసే వారికే మండల అధ్యక్ష పదవి కేటాయించాలని కాంగ్రెస్ కార్యకర్తలు కోరుతున్నారు.

# యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యం...కేటీఆర్



మహబూబాబాద్ జూన్ 1 మేజర్ న్యూస్ (సూర్య)యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యం ఉంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ సాధకులుగా మాతృభూమిపై తమకు ఉండే మమకారం ఇంకెవరికి ఉండదని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. లండన్ పర్యటనలో ఉన్న మాజీ మంత్రి కేటీఆర్ ను పలువురు ఔత్సాహిక యువ పారిశ్రామికవేత్తలు ఆదివారం కలిశారు. మహబూబాబాద్ మండలంలోని అమనగల్ గ్రామానికి చెందిన తెలంగాణ యాదవ మహాసభ జిల్లా యూత్ అధ్యక్షుడు నూకల రాకేష్ యాదవ్, మరి కొంతమంది యువకులు కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

సూర్య

సోమవారం 02 జూన్ 2025

## ఉపాధ్యాయుడు డాక్టర్ వి.గురునాధరావు ఎన్ సీ ఈ ఆర్ టీ వినూత్న విద్యా బోధన విధానాలు- ప్రయోగాల జాతీయ సదస్సుకు ఎంపిక..

### తెలంగాణ రాష్ట్రం నుండి ప్రతిష్టాత్మక ఎన్ సీ ఈ ఆర్ టీ వేదికపై మూడోసారిప్రదర్శనకు ఎంపికైన ఏకైక ఉపాధ్యాయుడు...

### జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.రవీందర్ రెడ్డి..



కేసముద్రం, జూన్ 1:మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలంలోని జడ్‌పీహెచ్‌ఎస్ పెనుగొండలో భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న డాక్టర్ వి. గురునాధరావు జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి నిర్వహిస్తున్న జాతీయ సదస్సు 2024%-%25 కు ఎంపికైనట్లు మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రవీందర్ రెడ్డి తెలిపారుఎంపికైనట్లు మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రవీందర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డిఇఓ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ..ఈ సదస్సు 2025 జూన్ 26,27 తేదీలలో న్యూ ఢిల్లీలో జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి విద్యా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని,విద్యా బోధనాశాస్త్రంలో కొత్త ఆచరణలను ప్రోత్సహించేందుకు ఈ వేదిక అత్యంత ప్రాముఖ్యత గలదని,గురునాధరావు ప్రాజెక్ట్ "హ్యాండ్స్-ఆన్ ఫిజిక్స్" విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం, అనుభవాత్మక పఠనాన్ని అభివృద్ధి చేసేలా రూపొందించ బడిందనీ,తెలంగాణ రాష్ట్రం నుండి ప్రతిష్టాత్మక ఎన్ సీ ఈ ఆర్ టీ వేదికపై మూడోసారి ప్రదర్శనకు ఎంపికైన ఏకైక ఉపాధ్యాయుడిగా గురునాధరావు నిలిచినట్లు డిఇఓ రవీందర్ రెడ్డి తెలిపారు.దీనికి ముందు 2018, 2022లలో ఈ సదస్సులో పాల్గొని జాతీయ స్థాయి అవార్డులు అందు కున్నారని,ఆయనకు రెండు డాక్టరేట్ డిగ్రీలు ఉండగా, సుమారు 100 పరిశోధనా పత్రాలను వివిధ యూనివర్సిటీలు , ప్రతిష్టాత్మక విద్యా సంస్థలు నిర్వహించిన, సదస్సులలో, సెమినార్లలో సమర్పించిన గొప్ప అనుభవం ఉందని,ఎంపికైన డా.వి. గురునాధరావు కు, ఆయనను ప్రోత్సహించిన పాఠశాల ప్రధానో పాధ్యాయులు,మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి కి ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ తరపున హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నట్లు డీఈఓ రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. గురునాధరావు సాధన జిల్లా విద్యా వ్యవస్థకు ఒక మోడల్‌గా నిలుస్తోందని డీఈవో ఎ.రవీందర్ రెడ్డి అన్నారు.

## రేపటి నుంచి రెవెన్యూ సదస్సులు



భీమదేవరపల్లి, జూన్ 01(మేజర్ న్యూస్ సూర్య):జూన్ 3వ తేదీ నుంచి 16వ తేదీ వరకు మండలంలోని 12 రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసిల్దార్ రాజేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ఇందులో భాగంగా మండలంలోని అన్ని రెవిన్యూ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి గ్రామంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సదస్సులు నిర్వహించనున్నట్లు చెప్పారు. రైతులు తమ భూములకు సంబంధించిన సమస్యలపై ఈ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆయా గ్రామాల్లో రెవిన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమ సదస్సులకు వచ్చే ముందు సంబంధిత పత్రాలను వెంట తీసుకురావాలన్నారు.

## ఉచిత యోగా ధ్యాన శిక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలి





### ధ్యానం తోనే దేహానికి ప్రశాంతత ఏర్పడుతుంది

### ఎస్సై జక్కుల పరమేష్

శాయంపేట, జూన్ 1, మేజర్ న్యూస్ సూర్య : మనిషి తన శరీరాన్ని ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉంచుకోవాలంటే ధ్యానం తోనే అది సాధ్యమని ఎస్సై జక్కుల పరమేష్ సూచించారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు మూడు రోజులపాటు మండల కేంద్రంలోని నవోదయ హైస్కూల్ లో శ్రీ రామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెస్ సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత యోగా ధ్యాన శిక్షణలో ప్రజలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని యోగాలో శిక్షణ పొంది ఆరోగ్యంగా ఉండాలని కోరారు. మనిషి తన శరీరాన్ని శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుకునేందుకు స్నాన పానాధులు ఎలా అవసరము మనసుని, హృదయాన్ని పరిశుభ్రంగా స్వచ్ఛంగా ఉంచుకునేందుకు ధ్యానం ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థులు ధ్యానం చేయడం వలన ఏకాగ్రత పెరిగి జ్ఞాపకశక్తి వృద్ధి చెందుతాయని అన్నారు. మూడు రోజులపాటు నిర్వహించే ఉచిత యోగ మరియు ధ్యాన శిక్షణ కార్యక్రమంలో యువకులు,విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామచంద్ర మిషన్ సంస్థ కోఆర్డినేటర్ ఎం శారద, జిల్లా కోఆర్డినేటర్ జి అచ్చయ్య, కే రమేష్, రాంబాబు, సత్యనారాయణ, సుధాకర్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక...



కేసముద్రం, జూన్ 1,కేసముద్రం స్టేషన్ గీతాంజలి హైస్కూల్ లో 18 సంవత్సరాల క్రితం పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో కలుసుకొని ఒకరిని ఒకరు ప్రేమ, ఆప్యాయతతో పలకరించుకొని తమ చిన్ననాటి అనుభవాలను, మధురస్మృతులను నెమరు వేసుకున్నారు.ఈ సందర్భంగా వారితో స్నేహపూర్వకంగా మెలిగిన సోదర సమానుడు గోపాల శ్రీకాంత్ మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ నివాళులర్పించి మౌనం పాటించారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వారు ప్రస్తుతం చేస్తున్న వృత్తి, ఉద్యోగ వివరాలను తెలుపుకుంటూ ఆనాటి మధుర స్మృతులను పంచుకున్నారు. ఉపాధ్యాయులు నేర్పిన పాఠాలతో మేము ప్రస్తుతం మంచి స్థానాల్లో ఉన్నామని తెలిపారు. అనంతరం వారికి విద్యా బుద్ధులు నేర్పిన నాటి ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి, వారి ఆశీర్వాదం పొందారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు మాట్లాడుతూ..నాటి విషయాలను విద్యార్థులతో పంచుకొని, విద్యార్థులంతా ఇంకా ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గనే యాదగిరి,గంట మహేందర్ రెడ్డి, పాశికంటి కుమార్, ఓరుగంటి శ్రీనివాస్, బందెల బాల రాజు, కుమార్ లెంకలపల్లి సంతోష్,గాజుల రవి కళ్యాణ్, పుష్ప,నిర్మల, కళావతి,విద్యార్థినీ విద్యార్థులు నలుగొప్పుల హరీష్, మాంకాల సాగర్, మరి పల్లి రోమన్, గూడ శ్రావ్య,తాటికొండ సంతోషి లక్ష్మి,పనికర శిరీష,గంట నివిల్,చిట్టె నరేష్,గుండు దిలీప్, అనిల్,ఎదర బోయిన,శ్రీకాంత్, వీరన్న హసీనా,స్వాతి, తదితరులు పాల్గొన్నారు.